
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 216 | సోమవారం 23-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



# సీఎం రేవంత్ అధ్యక్షతన నేడు క్యాబినెట్

- ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10శాతం తల్లిదండ్రులకు..
- 18 ఏండ్లలోపు పిల్లల డిజిటల్ మీడియాపై నియంత్రణ
- విద్వేష ప్రసంగాల నిరోధానికి చట్టం
- సాధ్యాసాధ్యాలపై చర్చించనున్న మంత్రివర్గం

హైదరాబాద్ సామాజిక తెలంగాణ:
'దేశంలోను, రాష్ట్రంలోనూ కన్నతల్లిదండ్రులను పట్టించుకోని ఉదంతాలను చూస్తున్నాం.. అలా కన్నవారిని గాలికొదిలేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మా ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించనుంది. వారి జీతాల్లోంచి ఎంతో కొంత తల్లిదండ్రుల ఖాతాల్లోకి జమయ్యే విధంగా విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం...' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పిన మాటలివి. ఆయన చెప్పిన ఈ అంశాన్ని సోమవారం -మిగతా 2 లో





## మోదీ సరికొత్త రికార్డు..

- ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు పూర్తి
- పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు కనుమరుగు: భారత రాజకీయాల్లో నవశకం
- గుజరాత్ సీఎంగా మొదలై.. దేశ ప్రధానిగా హ్యాట్రిక్ వరకు..
- 2001 నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో తిరుగులేని నేత
- నెహ్రూ రికార్డు సమం.. చామ్లింగ్ రికార్డు అధిగమనం: మోదీ 'పవర్' పాలిటిక్స్

న్యూఢిల్లీ
భారత ప్రధాని నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించాడు. ప్రభుత్వాధినేతగా 8,391 రోజులు పూర్తి చేసుకుని రికార్డు సృష్టించాడు. అటు సీఎంగా, ఇటు ప్రధానిగా మోదీ ఈ ఘనత దక్కించుకున్నాడు. 24 ఏళ్లకు పైగా రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వాధినేతగా, అది కూడా మధ్యలో ఎలాంటి విరామం లేకుండా కొనసాగి మోదీ రికార్డు నెలకొల్పాడు. దీంతో ఇప్పటివరకు అత్యధిక (8,390) రోజులు పదవిలో కొనసాగిన సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ ఛామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు.ప్రధాని మోదీ తొలిసారిగా 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2014లో ప్రధాని పదవి చేపట్టేవరకు ఆయన సీఎంగానే కొనసాగారు. ప్రధానిగా మోదీ ఇంకా కొనసాగుతూనే ఉన్నారు. ఇదే సమయంలో గుజరాత్ రాష్ట్రానికి ఎక్కువ కాలం సీఎంగా పని చేసిన ఘనత కూడా ఆయన సొంతం. అలాగే, ముఖ్యమంత్రుల నుంచి ప్రధాని పదవి చేపట్టి, ఎక్కువ కాలం కొనసాగింది కూడా మోదీయే. మోదీ ప్రధానిగా హ్యాట్రిక్ సాధించారు. 2014, 2019, 2024లో మోదీ తన పార్టీని, కూటమిని గెలిపించి -మిగతా 2 లో

# మళ్ళీ మాదే అధికారం

## సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి



- రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల
- ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి
- వ్యవసాయమూ తెలుసు.. చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు
- అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు ఉత్సవాల సభ
- వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

మెదక్ ప్రాంతీయ ప్రతినిధి సామాజిక తెలంగాణ:
"రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు. -మిగతా 2 లో



## తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

- నేడు రైతు ఖాతాల్లో జమ
- మొదట విడతలో ఎకరా వరకు అందరికీ వర్తింపు
- 68.90 లక్షల మంది రైతులకు లబ్ధి
- ఏప్రిల్ రెండో వారంలో రెండో విడత రూ.2,650 కోట్లు

హైదరాబాద్ సామాజిక తెలంగాణ:
రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,446.94 కోట్లను విడుదల చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ కానున్నాయి. అయితే, తొలి విడతలో భూమి ఉన్న ప్రతి రైతుకూ ఒక ఎకరా వరకు(మొత్తం 57,44,907.19 ఎకరాలు) మాత్రమే ఇది వర్తించనున్నది. దీంతో 68,89,955 మంది రైతులకు లబ్ధిచేకూరనున్నది. ఏప్రిల్ రెండో వారంలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నది. రెండో విడత పూర్తయ్యే సరికి 70 నుంచి 80 శాతం రైతులకు రైతు భరోసా పూర్తికానున్నది. -మిగతా 2 లో



## ఇరాన్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్

- హర్మ్యూజ్ జలసంధిని 48 గంటల్లో తెరవాలి..
- తెరవకపోతే,అతి పెద్దదైన విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా ధ్వంసం చేస్తాం

న్యూఢిల్లి
ఇరాన్‌పై మరోసారి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. 48 గంటల్లోగా ఇరాన్ ఎటువంటి బెదిరింపు లేకుండా హర్మ్యూజ్ జలసంధిని తెరవకపోతే, ఆ దేశంలోనే అతి పెద్దదైన విద్యుత్ ప్లాంట్లను పూర్తిగా ధ్వంసం చేస్తామని ట్రూత్ సోషల్ మీడియా వేదికగా మరోసారి పోస్ట్ చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్ చేసిన ప్రకటన రాజకీయ విశ్లేషకులను ఆలోచనలో పడేసింది. ట్రూత్ సోషల్ వేదికగా డోనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ ద్వారా తమ లక్ష్యాలకు చేరువైనట్లు ఆయన వెల్లడించారు. ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్య గురించి ట్రంప్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా తెలిపారు. ఇరాన్‌కు చెందిన క్షిపణి సామర్థ్యం, లాంచర్లు, ఇతర ఆయుధాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇరాన్ ఇండస్ట్రియల్ బేస్‌ను కూడా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశ నేవీ, ఎయిర్ ఫోర్స్‌ను కూడా దెబ్బతీశామన్నారు. యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలను కూడా ధ్వంసం చేశామన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేసే సామర్థ్యాన్ని పూర్తిగా దెబ్బతీశామన్నారు. పశ్చిమాసియాలోని తమ మిత్ర దేశాలను రక్షించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ ఇతర దేశాల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. కీలకమైన హోర్ముజ్

## ఎఫ్-15'పై ఇరాన్ దాడి

- హోర్ముజ్ సమీపంలో కూల్చివేసినట్టు ప్రకటన
- ట్రంప్ '48 గంటల అల్టిమేటం' అనంతర పరిణామం





## కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ సమావేశం
- పెట్రోలియం, విద్యుత్, ఎరువులపై చర్చ
- సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- హాజరైన రాజ్‌నాథ్, అమిత్ షా, నడ్డా, పలువురు మంత్రులు

న్యూఢిల్లీ
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో భారత్‌లో ఇంధన సంక్షోభం ఆందోళన కలిగిస్తున్నది. ఈ తరుణంలో ప్రధాని మోడీ.. పలువురు కేంద్ర మంత్రులతో కీలక సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులపై వారితో చర్చించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, శివరాజ్‌సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పురి, సర్బానంద సోనోవాల్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ హాజరయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై మంత్రులతో ప్రధాని మోడీ చర్చించారు. గ్యాస్, పెట్రోల్ , ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్న ప్రధాని.. సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని -మిగతా 2 లో

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

- 25న పార్టీ సభ్యత్వానికి రాజీనామా :
- మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



జగిత్యాల సామాజిక తెలంగాణ:
కాంగ్రెస్ పార్టీలో తాను ఇకపై కొనసాగే పరిస్థితి లేదని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని, ఈ నెల 25న సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. 20నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను ఈ నిర్ణయానికి తీసుకొచ్చాయని, మానసిక క్షోభను అనుభవించానని తెలిపారు. -మిగతా 2 లో

# ఇందిరమ్మ ప్రభుత్వమంటే ఓ భరోసా

## మూడు ఎకానమిక్ జోన్లుగా రాష్ట్ర అభివృద్ధి

- ఇందిరమ్మ జీవిత బీమాతో 1.15 కోట్ల కుటుంబాలకు భరోసా
- ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరిచేలా బడ్జెట్
- రాష్ట్ర జీడీపీని పెంపొందించేలా బడ్జెట్ ప్రవేశపెట్టాం
- ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి
ఇందిరమ్మ ప్రభుత్వమంటే ఓ భరోసా అని.. బడ్జెట్ సంఖ్యల చుట్టూ తిరిగే సంఖ్యలు కాదు.. ప్రజల చుట్టూ తిరిగే అంకెలు మాత్రమేనని, ప్రజల జీవనస్థితిగతులు మెరుగు పడటానికి ఉపయోగపడేది బడ్జెట్ అని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. దేశంలోనే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అనేది అతిపెద్ద భరోసా అన్నారు. -మిగతా 2 లో



## లష్కర్-ఎ-తోయిబా కమాండర్ హత్య



హైదరాబాద్ సామాజిక తెలంగాణ:
లష్కర్-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయం 'మార్కజ్ తాయిబా'లో శనివారం సీనియర్ కమాండర్ బిలాల్ అరిఫ్ సలాఫీ అత్యంత దారుణ హత్యకు గురయ్యాడు. ఈద్ ప్రార్థనల అనంతరం బయటకు వస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు అతన్ని సమీపం నుండి తుపాకీతో -మిగతా 2 లో

# మళ్ళీ మాదే అధికారం

మొదటి తరువాయి

అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయను న్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.

**రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..**

ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గ చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు



కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు.

**ప్రయివేటు మోజు వద్దు**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు. మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.

**సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి**

2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు. "మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ అధ్యక్షతన నేడు క్యాబినెట్

మొదటి తరువాయి

నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో సాయంత్రం 5 గంటలకు క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లోంచి కనీసం 10 నుంచి 15 శాతం వరకు తల్లిదండ్రుల ఖాతాల్లో జమయ్యేలా విధానపరమైన నిర్ణయం తీసుకుంటే ఎలా ఉంటుందనే అంశంపై చర్చించనున్నారు. దీనికి మంత్రివర్గం ఆమోదముద్ర వేస్తే... ఆ వెంటనే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టనున్నారని సమాచారం. దీంతోపాటు 18 ఏండ్లలోపు పిల్లలను డిజిటల్ మీడియా నుంచి రక్షించేందుకు వీలుగా 'డిజిటల్ మీడియా నిరోధక, నియంత్రణ చట్టాన్ని' తీసుకురావాలనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. ఇందుకు సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులు, సాంకేతికాంశాలను పరిశీలించి విధి విధానాలు ఖరారు చేయటంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. రాష్ట్రంలో 'మత విద్వేష ప్రసంగాల నియంత్రణ'కు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కూడా క్యాబినెట్ సమాలోచనలు చేయనుంది. దీనిపై కర్నాటక ప్రభుత్వం ఇప్పటికే కొంత కసరత్తులు చేసింది. వాటిపై అధ్యయనం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితోపాటు గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గిగ్ వర్కర్ల బిల్లు, క్యూర్.. ప్యూర్..రేర్‌లకు సంబంధించిన బిల్లుల సవరణపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదముద్ర వేయనున్నారు. వీటన్నింటిలో ఏయే అంశాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపితే.. ఆయా అంశాలపై అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెడతారని ఉన్నతాధికారులు తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో సమయాన్నిబట్టి వాటికి ఆమోదముద్ర వేస్తారు. టైం సరిపోకపోతే వచ్చే వర్షాకాల సమావేశాల్లో వాటిని ఓకే చేస్తారని సమాచారం.

# ఇందిరమ్మ ప్రభుత్వమంటే ఓ భరోసా

మొదటి తరువాయి

రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఈ జీవిత బీమా వర్తింపజేస్తున్నట్టు తెలిపారు. ఇటువంటి స్కీం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. విద్యా, వైద్య, గృహనిర్మాణం, వ్యవసాయం, పౌష్టికాహారం, పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పన.. ఇలా అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర జీడీపీని పెంపొందించే దిశగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బడ్జెట్ ఆవశ్యకతను వివరిస్తూ భట్టి మాట్లాడారు.

**కొత్తగా మూడు స్కీంలు..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలందరికీ పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అల్పాహారంతోపాటు వారంలో మూడ్రోజులు పాలు, మరో మూడ్రోజులు రాగి జావ ఇవ్వాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం పెట్టాలని నిర్ణయించామన్నారు. మానవ వనరులను వృద్ధి



చేసుకోవాలనే లక్ష్యంతో ఈ మూడు పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఏడాది కూడా నియోజకవర్గానికి వెయ్యి ఇండ్ల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ మోడల్ స్కూల్ చొప్పున మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్‌కార్డును ప్రవేశపెట్టిన ఘనత కూడా తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.2 కోట్ల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామన్నారు. జీడీపీని పెంపొందించే అనేక రంగాలకూ బడ్జెట్‌లో రాయితీలు ఇచ్చామన్నారు. 68.89 లక్షల పట్టాదారులకు ఎకరానికి రూ.6వేల చొప్పున 3,460.94 కోట్లు రైతుభరోసా కింద రైతుల అకౌంట్లో జమ చేస్తామన్నారు. 45 రోజుల్లో మూడు విడతలుగా రైతుభరోసా రైతులందరి అకౌంట్లలో జమ అవుతాయని తెలిపారు. ప్రపంచీకరణ నేపథ్యంలో స్కిల్డ్ యూనివర్శిటీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ చొప్పున మంజూరు చేశామన్నారు.

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

మొదటి తరువాయి

ఇప్పటికే ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్పీజీ కేటాయింపులను పెంచింది.



# మోదీ సరికొత్త రికార్డు..



మొదటి తరువాయి

అధికారం చేపట్టారు. ఇంతకుముందు మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన జవహర్ లాల్ నెహ్రూ రికార్డును సమం చేశారు. వరుసగా దేశంలో అత్యధిక రోజులు పదవిలో కొనసాగిన రెండో ప్రధానిగా కూడా మోదీ నిలిచారు. ఈ విషయంలో ఇందిరాగాంధీ రికార్డును మోదీ దాటారు. అలాగే ఒక పార్టీ పక్ష నేతగా వరుసగా ఆరుసార్లు ఎన్నికైన ఘనత కూడా ఆయనదే. మోదీ అత్యధిక రోజులు దేశంలో ప్రభుత్వాధినేతగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు.ద

## ఇరాన్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి తరువాయి

జలసంధికి రక్షణ ఏర్పాటు చేయాలని, ఆ జలసంధిని వినియోగించే దేశాలు దానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ అంశంలో సహాయం అవసరమైతే తాము ఆ దేశాలను ఆదుకోనున్నట్లుచెప్పారు. తాము చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ పట్ల శ్రద్ధ చూపిన వారికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలనుకుంటునున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇలా తీవ్ర వాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

మొదటి తరువాయి

అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 5,22,313 మంది రైతులకు 268.57 కోట్ల రూపాయల లబ్ది చేకూరనున్నది. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 24,935 మంది రైతులకు 10.43 కోట్లు విడుదల కానున్నాయి.

## ఎఫ్-15'పై ఇరాన్ దాడి

-హోర్ముజ్ సమీపంలో కూల్చివేసినట్టు ప్రకటన

-ట్రంప్ '48 గంటల అల్టిమేటం' అనంతర పరిణామం

**టెహ్రాన్**

పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతల నడుమ అమెరికా, ఇరాన్‌లు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నాయి. హోర్ముజ్‌ను 48 గంటల్లో తెరవాలనీ, లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నుంచి కూడా ప్రతిఘటన తప్పదని ఇరాన్ సైతం బదులిచ్చింది. దీంతో మధ్యప్రాచ్యంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. శత్రు దేశానికి చెందిన ఎఫ్-15ను లక్ష్యంగా చేసుకొని క్షిపణులతో దాడి చేసినట్టు పేర్కొంది. దక్షిణ తీర ప్రాంతం హోర్ముజ్ ద్వీపం సమీపంలో ఇరాన్ మీదుగా ఎగురుతున్న 'శత్రువు' ఎఫ్-15 యుద్ధ విమానాన్ని అడ్డగించి, తమ క్షిపణులతో కూల్చివేసినట్టు వివరించింది. ఈ మేరకు ఇరాన్ వైమానిక రక్షణ ప్రధాన కార్యాలయం ఆదివారం తెలిపింది.

## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

మొదటి తరువాయి

నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పార్టీ వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేశానని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినట్టు గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితులు క్లిష్టంగా మారాయని తెలిపారు. పార్టీ కార్యకర్తల హక్కులను కాలరాస్తున్నారని, గౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నెల 25న బండారి గార్డెన్‌లో అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంలో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణకు కరువు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రాజెక్టును విస్మరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తన స్వేచ్ఛకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నానని, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.

## లష్కర్-ఎ-తోయిబా కమాండర్ హత్య

మొదటి తరువాయి



కాల్చి, కత్తులతో నరికి చంపారు. 2005 నుండి సంస్థలో కీలక పాత్ర పోషిస్తూ, నిధుల సమీకరణ, రిక్రూట్‌మెంట్లలో ఆరితేరిన సలాఫీని ఆసుపత్రిలో చేర్పించినా, చికిత్స పొందుతూ మరణించినట్లు నివేదికలు తెలిపాయి.

# మాదిగలపై కాంగ్రెస్ పార్టీలో వివక్ష - ఎమ్మార్పీఎస్ తీవ్ర ఆగ్రహం

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల కూర లక్ష్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నాగర్‌కర్నూల్ డీసీసీ జిల్లా కమిటీపై తీవ్ర విమర్శలు చేశారు. 32 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో జిల్లాలో అధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేవలం ఒక్కరికి మాత్రమే అవకాశం ఇవ్వడం మాదిగ జాతిని అవమానించడం అని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 15 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ, నాయకత్వ పదవుల విషయంలో వారిని పక్కన పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదని, మాదిగలను అణచివేసే విధానం అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాదిగలను కేవలం కూలీలు, డప్పు వాళ్లుగా మాత్రమే చూసే దృక్కోణం సరికాదని విమర్శించారు. మాదిగలకు కూడా నాయకత్వం వహించే అర్హత ఉందని, వారి కృషితో గెలిచిన నాయకులు ఇప్పుడు వారికి అవకాశాలు ఇవ్వడంలో వెనుకడుగు వేయడం తగదని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు ఉద్దేశ పూర్వకంగా మాదిగ నాయకత్వాన్ని అణచివేస్తున్నారని ఆరోపించారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో పార్టీ నడుస్తోందని, సామాజిక న్యాయం క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాగర్‌కర్నూల్ డీసీసీ కమిటీని రద్దు చేసి, జనాభా ప్రాతిపదికన మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులుగా మాదిగ నాయకులను నియమించడంతో పాటు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే అచ్చంపేట నుంచి ప్రారంభమయ్యే నిరసనలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని హెచ్చరించారు. మాదిగల ఆత్మగౌరవంతో ఆటలాడవద్దని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, తాలూకా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న అడవులు

## జలాశయాలు కనుమరుగవుతున్న పలు జీవరాశులు

**లకావత్ సిల్మా నాయక్ ప్రధానోపాధ్యాయులు**



హైదరాబాద్, మార్చి22,
అంతర్జాతీయ అటవీ దినోత్సవం, మరియు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 21న జరుపుకుంటారు. అడవుల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం మరియు వాటి సంరక్షణకు ప్రోత్సహించడం కోసం ఐక్యరాజ్యసమితి 2012లో దీనిని ప్రకటించింది. 2026 సంవత్సరపు ఇతివృత్తం అడవులు మరియు ఆర్థిక వ్యవస్థ జీవనోపాధికి మద్దతు ఇవ్వడం, ఉద్యోగాలను సృష్టించడం, వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మరియు స్థిరమైన ఆర్థిక అభివృద్ధికి అటవులు చేసే ముఖ్యమైన పాత్రను ఇది హైలైట్ చేస్తుంది అని తెలియజేశారు. అదేవిధంగా మార్చి22 ప్రపంచ జలదినోత్సవం జలాశయాలు కూడా(చెరువులు, కుంటలు) కనుమరుగవుతున్నాయి. సమస్త జీవకోటి నీటికోసం అన్వేషించే పరిస్థితి ఉందన్నారు. సహజ వనరుల సంరక్షణ కోసం ప్రముఖంగా కృషి చేస్తున్న పర్యావరణ పరిరక్షణ సంస్థ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ ఫౌండర్ చైర్మన్ పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ అధిక మొత్తంలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, జల సంరక్షణ కోసం ఇంకుడు గుంతలు నిర్మించి భూగర్భ జలాల పెంపు కోసం నిరంతరం కృషి చేస్తోంది అని తెలియజేశారు. ఆ సంస్థ చీఫ్ అడ్వైజర్ గా పలు కార్యక్రమాలలో పాల్గొనడం గర్వంగా ఉంది అని తెలియజేశారు. అడవులు, చెట్లు, జలాశయాలు కనుమరుగై పోతుండటం వల్ల వివిధ రకాల పక్షి, జంతుజాతులు నశించి పోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బయోడైవర్సిటీ (జీవవైవిద్యం) కు విఘాతం కలిగిస్తే ప్రకృతి విపత్తులు, వాతావరణ పరిస్థితుల్లో సమతుల్యత పై ప్రభావం పడుతుంది అన్నారు. కావున ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి అన్నారు.

# కృష్ణ భక్తి రస స్వాదనలో లీనం కావాలి

**విభిషణ్ ప్రభుజీ**



జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధిమార్చ్ 22:
ఇంద్రియ భోగాలను త్యజించి కృష్ణ భక్తి రస స్వాదనలో లీనమైనవారికి శ్రీకృష్ణుడు అన్ని అవసరాలను తీరుస్తారని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు విభిషణ్ ప్రభుజీ ఉద్బోధించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలోఆదివారం నాడు 199 వ సంకీర్తన అనంతరం శ్రీ రామ్ కాలనీలోని శివనాగేశ్వర్ మందిరం లో ఏర్పాటు చేసిన సత్సంగ సభలో భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. మనిషి తన కర్మల యందు స్థిరుడై ఉండి ఇంద్రియ కోరికలపై ఏ మాత్రం కలత కలగకుండా ఉండాలని సూచించారు. ఎంత నీరు వచ్చినప్పటికీ సముద్రం ఏ రకంగా నిశ్చలంగా ఉంటుందో అదే రీతిగా మనిషి జీవించాలని హితవు పలికారు. కృష్ణ భక్తి సేవలో నిమగ్నమైన ప్రతీ మనిషి సదా ఆనందపూర్వకంగా తన జీవన యాత్రను కొనసాగిస్తాడని సెలవిచ్చారు. బాహ్య సౌందర్యానికి చలించకుండా అంతర్ముఖుడై భక్తి ప్రపత్తులతో ఉండాలని, అదే జీవన పరమార్థమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగవద్గీత సాంఖ్యయోగం లోని 69,70 శ్లోకాలను తాత్పర్య సహితంగా వివరిస్తూ భక్తులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. స్థానిక హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు మాట్లాడుతూ వచ్చే నెల 5 వ తేదీన జరుగనున్న మహా నగర సంకీర్తన జయప్రదం చేయాలని కోరారు. సమిష్టిగా కృషి చేస్తూ మహా నగర సంకీర్తన, ఆశ్రయ్ కార్యక్రమాలను చిరస్మరణీయంగా జరుపుకోవాలని అభ్యర్థించారు.



వచ్చే నెల 5 వ తేదీన సాయంత్రం 5 గంటలకు శ్రీమాణిక్ ప్రభు మందిరం నుండి బయలుదేరే శోభాయాత్ర హనుమాన్ మందిరం, మెయిన్ రోడ్డు, అంబేద్కర్ విగ్రహం, గంజ్ మీదుగా సంకీర్తన చేస్తూ రతన్ మెడికల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభిస్తారని అటు నుంచి శ్రీ మార్కండేశ్వర మందిరం చేరుకొని పద్మశాలి భవనం లో ఆశ్రయ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆశ్రయ్ కార్యక్రమం లో కీర్తనలు, హరేకృష్ణ మూమెంట్ రాష్ట్ర బాధ్యుల ద్వారా ప్రవచనం, గౌర హారతి ఇత్యాది కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా భక్తులకు హరేకృష్ణ మహామంత్ర జపం విధానం, భగవద్గీత పఠనం పై సూచనలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అనంతరం మహాప్రసాదం వితరణ తో కార్యక్రమం ముగుస్తుందని తెలియజేశారు. అంతకు ముందు కృష్ణ కీర్తనలతో శ్రీరాం కాలనీలోని వీధుల్లో శోభాయాత్ర నిర్వహించి కీర్తనలను ఆలపించారు. హుగ్గెల్లి లోనూ పల్లె సంకీర్తన ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామం లోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 164వ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది. చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ఆంజనేయ స్వామి మందిరం నుండి మొదలైన సంకీర్తన గ్రామ ప్రధాన వీధుల మీదుగా సాగింది. అత్యంత శోభాయమానంగా సాగిన పల్లె సంకీర్తనతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో వెలసిల్లింది.

# లక్ష్మీపల్లి గ్రామంలో ఈరోజు నుండి ఎన్,ఆర్,ఈ,జి,ఎస్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**గ్రామ సర్పంచు ఇటిక్యాల పెంటమ్మ
మాజీ జడ్పిటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్**





వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో లక్ష్మీపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు. లక్ష్మీపల్లి గ్రామంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో ఎన్,ఆర్,ఈ,జి,ఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను మన గ్రామ మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ నాయకత్వంలో వారీ మాతృమూర్తి లక్ష్మీపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ వారి ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ గోవుల మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ నాయకత్వంలో లక్ష్మీపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిసి రోడ్డు పనుల కాంట్రాక్టర్లు, పలుస రవీందర్ గౌడ్, ఇటిక్యాల భాస్కర్ యాదవ్, పాటి మీని శ్రీశైలం యాదవ్, ఇటిక్యాల శేఖర్ యాదవ్, మధుగం మహేష్ యాదవ్, ట్రాక్టర్ సాములు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వార్డు మెంబర్లకు ఐదు రోజుల ఓరియెంటేషన్ శిక్షణ ప్రారంభం



జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు ఐదు రోజుల ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ రామకృష్ణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టంలోని విధి విధానాలు, బాధ్యతలు మొదలైన విషయాలపై ప్రతి వార్డు మెంబర్‌కు అవగాహన ఉండాలని తెలిపారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. చట్టంలోని అన్ని అంశాలపై మాస్టర్ ట్రైనర్లు రాకేష్, రమేష్, రాజశేఖర్, రవి శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి బ్యాచ్‌లో అమ్మకపేట, ఎర్రాపూర్, డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్, కేశాపూర్, కోజన్ కొత్తూరు, ఇబ్రహీంపట్నం గ్రామాలకు చెందిన మొత్తం 79 మంది వార్డు మెంబర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

# గోదావరిలో చేపలు పట్టేందుకు వెళ్లి యువకుడు మృతి



జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి,
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ గ్రామ శివారులో గోదావరి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భర్తీపూర్ గ్రామానికి చెందిన చేట్టి వెంకటేష్ (25) 21-03-2026 మధ్యాహ్నం 1 గంట సమయంలో చేపలు పట్టేందుకు గోదావరి నదికి వెళ్లి, చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోయి మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి చేట్టి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డి నియామకం



**సామాజిక తెలంగాణ అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ప్రేమ్ :** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరధి ఎల్లుపేట గ్రామానికి చెందిన పట్లోళ్ల అశోక్ రెడ్డి గతం 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వ్యక్తికి అధిష్టానం గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాటిస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సంఘటన సృజన్ అభియాన్ ద్వారా ఏఐసిసి అబ్బర్వేటరీ కమిటీ తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా పర్యటించి కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీని ప్రకటించింది. ఈ కమిటీలో టేక్మల్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. విద్యా సాగర్ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని అన్నారు.ఆయన నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్లోల అశోక్ రెడ్డి మాట్లాడుతూ... నా నియామకానికి సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ సీనియర్ నాయకులు మాన్ కిషన్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముప్పారం గ్రామంలో సిసి రోడ్ వేయించి సర్పంచ్

**మండల అధ్యక్షులు శశి రెడ్డి**



**సామాజిక తెలంగాణ ప్రతినిధి అశోక్**
అల్లాదుర్గ్ మండల్.ముప్పారం గ్రామంలో సిసి రోడ్డు పనులు పెద్దలు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ సహకారంతో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు, బాలకిషన్ గారు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ ముప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల విట్టల్ రెడ్డి, శేఖర్ పటేల్,నాయకుల ఆంజనేయులు విష్ణువర్ధన్ రెడ్డి రమేష్ వంశి నారాయణ సునీల్ బీరప్ప ప్రజలు పాల్గొన్నారు

# ముజీబ్ కు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్



**బాగ్, మార్చి 22 (సామాజిక తెలంగాణ) :**
రంజాన్ పర్వదినం సందర్భంగా టీఎన్జీఓఎస్ యూనియన్ సెంట్రల్ జనరల్ సెక్రటరీ డా. ఎస్. ఎం. హుస్సైనీ ముజీబ్ ను టీఎన్జీఓఎస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్ శాలువా, పుష్పగుచ్ఛం, హారంతో ఘనంగా సన్మానించి, ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓఎస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రటరీసుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రటరీశివ, శేఖర్ కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్, టీఎన్జీఓఎస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ ఈసీ సభ్యుడు ప్రియదేవ్ ఠాకూర్, ఫజీయుల్ల జుబేర్, మురళీధర్, మధుకర్, అధినారాయణ, అనిల్ కుమార్, కృష్ణ, రాజు, దామోదర్, కైరాజ్, రమేష్, రవి, బాలాజీ గోస్వామి, సురేష్, సమీర్, అన్వర్, ఫరూక్ పాల్గొన్నారు.

# టిసిసి రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ నారాయణ్ ముదిరాజ్ కు ఘన సన్మానం

**బషీర్ బాగ్, మార్చి 22 (సామాజిక తెలంగాణ):**

ముది రాజ్ లు విద్యా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెంది చైతన్యవంతులు అవుతారని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ స్పీకర్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. ముదిరాజుల అచీవ్మెంట్ అవార్డ్స్ ప్రతిభ పురస్కార అభినంద సత్కార సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా గత నలభై సంవత్సరాలుగా సమాజ అభివృద్ధి సంక్షేమ అభివృద్ధిలో నిరంతరం ఎనలేని కృషి చేస్తున్న, ఇటీవలే అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సస్లో లో అవార్డు పొందిన తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం శాఖ తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ముదిరాజ్ కు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. గత 40 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, జాతీయ సమైక్యత, మహిళల యువజన, విద్యార్థి సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం



పాటుపడుతూ కిడ్నీ, గుండె, ఎయిడ్స్, క్షయ, క్యాన్సర్, మాదకద్రవ్యాల వ్యతిరేకం, సైన్స్ అండ్ టెక్నాలజీలో, కాలుష్య నివారణ తదితర అంశాలలో సదస్సులు ర్యాలీలు, అవగాహన శిబిరాలు నిర్వహించి రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రిలు, హైకోర్టు న్యాయమూర్తులు,రాష్ట్ర కేంద్ర మంత్రివర్యులు ద్వారా ఎన్నో అవార్డులు పొంది ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీ పి చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, తెలంగాణ వేదిక్ మ్యాస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ బి సాయికిరణ్, కూలీ సమాజ్ ఢిల్లీ సంఘం జాతీయ అధ్యక్షులు రూటం భూపతి , ప్రొఫెసర్ రాములు,ట్రస్ట్ లయన్ కోడివేల హనుమంతరావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్,వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, డాక్టర్లు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఈ సన్మానంలో పాల్గొని డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు అభినందనలు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ /సామాజిక తెలంగాణ /మార్చి 22,**
దేవరకొండ పట్టణంలోనీ గల ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 251 మందికి గాను రూ.92,61000 లు గల చెక్కులను కొండమల్లేపల్లి, డిండి,చింతపల్లి, దేవరకొండ, చందంపేట మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదివారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 3526 చెక్కులను దాదాపు రూ.16 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఎల్ ఓ సి ద్వారా 293 మందికి రూ.9 కోట్ల రూపాయలు తో మెరుగైన వైద్యం అందించామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అత్యవసర పరిస్థితులలో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో సీఎం సహా యనిది ముఖ్యపాత్ర





పోషిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. జూన్ 2వ తేదీ 2026 నుంచి రాష్ట్రంలో సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద మధ్యతరగతి ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా అందించే కార్యక్రమం జరుగుతుందని, ఇది పేద కుటుంబాలకు ఎంతో లాభదాయకమని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకం 2026 -27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ -ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. బ్రేక్ పాస్ పథకాన్ని ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు మిగతా మూడు రోజులు రాగి జావా అందించడం జరుగుతుందని ఇది విద్యార్థులకు ఆరోగ్యపరంగా మంచిగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ సంఘ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు సర్పంచులు కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత వార్డు మెంబర్ ఇందిరమ్మ ఇళ్లు రిబ్బన్ కటింగ్ చేయడం నేరమా

**మక్తల్ మార్చి 22 (సామాజిక తెలంగాణ)**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం కన్మనూర్ గ్రామంలో స్థానిక దళిత వార్డు మెంబర్ ఇందిరమ్మ ఇల్లు రిబ్బన్ కటింగ్ చేసి గృహప్రవేశం చేయడం నేరమా దళితులను గౌరవించడమే కాంగ్రెస్ పార్టీ తప్పా దళితులంటే అంత చిన్న చూపా యథారాజ తథఃప్రజా అన్నట్టు దేశంలో మోడీ బిజేపి ప్రభుత్వం దళితులకు మహిళలకు వ్యతిరేకంగా పనిచేస్తూ అనచివేస్తుంటే గ్రామాల్లో బిజేపి కార్యకర్తలు కూడా అలాగే చేస్తున్నారు అగ్రకుల అహంకారంతో దళితులను చిన్నచూపు చూస్తే ఖబర్దార్ మాల మాదిగలు రాజకీయంగా ఎదగడం బిజేపి నేతలకు నచ్చదా నిన్న కన్మనూర్ గ్రామంలో దళిత ప్రజాప్రతినిధిపై జరిగిన ఘటన హేయమైన చర్యమక్తల్ నియోజకవర్గం మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదోడి సొంతింటికళ నేరవేర్చడానికి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్దిపోందిన వడ్ల అనురాధ గారి గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులను స్థానిక 1వ వార్డు మెంబర్ మాల ఆనంద్ గారిని ఆహ్వానించి వారి చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేయడానికి ఏర్పాట్లు చేశారు రిబ్బన్ కటింగ్ చేసే సమయంలో స్థానిక సర్పంచ్ అంకిత కూడా ప్రక్కనే ఉన్నారు దళితడు అయిన మాల ఆనంద్ రిబ్బన్ కటింగ్ చేయడాన్ని చూసి సహించలేని సర్పంచ్



భర్త సురేందర్ గౌడ్ నీది రిబ్బన్ కటింగ్ చేసే స్థాయికాదు అని అసభ్య పదజాలంతో దురుసుగా ప్రవర్తించారు అదే సమయంలో ప్రక్కనే ఉన్న నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ దళితులంటే అంతా చిన్నచూపు తగదని 1వ వార్డులో జరుగుతున్న కార్యక్రమం కాబట్టి మాల ఆనంద్ గారితో రిబ్బన్ కటింగ్ చేయించారు అది చూసి సహించలేని దళిత వ్యతిరేకి సర్పంచ్ భర్త సురేందర్ గౌడ్ అసభ్య పదజాలంతో దూసించడం జరిగింది భార్య సర్పంచ్ అయితే భర్త పెత్తనం చేస్తూ దళితుడైన మాల ఆనంద్ గారిని అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీసం చెన్నయ్య సాగర్ గారిపై అనవసరమైన నిందలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాధిత వార్డు మెంబర్ మాల ఆనంద్ దళిత సంఘం నాయకులు లంకాల పెంటప్ప మాలఈశ్వరయ్య ఆటో కుర్మన్న చింతలయ్య సందీప్ కుర్మన్న తదితరులు పాల్గొన్నారు

# అబద్దాల కాంగ్రెస్ పార్టీ అంకెల గారడీ బడ్జెట్

**కాంగ్రెస్ ప్రభుత్వం నోరు తెరిస్తే అబద్ధాలు. పథకాల అమలు చేయడంలో విఫలం.**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు.**





**సామాజిక తెలంగాణ పర్వతగిరి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని, ప్రతిసారి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలను పునరావృతం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారని2023 డిసెంబర్ నుంచి 2026 ఫిబ్రవరి వరకు సుమారు 3.47 లక్షల కోట్లు రూపాయలు అప్పులు తీసుకుని, అందులో 3.30 లక్షల కోట్లు రూపాయలు వడ్డీలకు చెల్లించామని, కేవలం 17 వేల కోట్లు రూపాయలు మాత్రమే ఖర్చు చేశామని చెప్పడం అసత్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అప్పులను రీషెడ్యూల్ చేసి పూర్తిగా చెల్లించినట్లు ప్రచారం చేయడంసరికాదన్నారు.సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రజలకు నిజాలు చెప్పి గత ప్రభుత్వం తీసుకొచ్చి పథకాలను పునరుద్ధరించాలన్నారు.

**కాంగ్రెస్ బడ్జెట్ గారడి బడ్జెట్ -మాజీ పిఎసిఎస్ చైర్మన్ మోటాపోతుల మనోజ్ గౌడ్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలయింది,రాష్ట్ర ప్రజలందరినీ కాంగ్రెస్ పార్టీ నిలువునా ముంచింది.ఆరు గ్యారెంటీ ల పేర్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.ఈ బడ్జెట్ పూర్తిగా అసంపూర్తిగా ఉందని తెలంగాణ ప్రజలు ప్రత్యేకంగా గమనిస్తున్నారు. బడ్జెట్ అంకెల గారడి బడ్జెట్ ఈ బడ్జెట్ డోల్ల... మహిళలను కోటీశ్వరులు చేస్తామని కోటి పలుకులు పలికారు,నిరుద్యోగులకు రాజీవ్ యువకిరణాలు పథకం ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశారు. మహిళలకు తులం బంగారం అన్నారు..ఏ ఒక్కరికైనా ఇచ్చారా..? వికలాంగులకు వాహనాలని అన్నారు.ఇలా అనేక స్కీములు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ నాయకుడు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు.

**కాంగ్రెస్ సర్పంచ్ లకే ఎన్ ఆర్ యస్ జీ నిధులు-బిఆర్ఎస్ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్**

పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు మాత్రమే ఎన్ఆర్ యస్ జి నిధులు కేటాయిస్తున్నారు. మండల వ్యాప్తంగా 14 మంది బిఆర్ యస్ సర్పంచులు ఉంటే ఏ ఒక్క గ్రామానికి కూడా నిధులు కేటాయించకపోవడం వివక్షత చూపినట్లే. పర్వతగిరి మండలం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చారని చెప్పుకునే నాయకులు సంబంధిత అధికారులు అన్ని గ్రామాలకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు వచ్చే విధంగా చొరవ తీసుకొవాలి లేని పక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ సర్పంచ్లు వార్డు మెంబర్లతో కలిసి కలెక్టరేట్ స్థానిక ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఏంయంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, ఏంయంసి మాజీ డైరెక్టర్ లు బొయినపల్లి యుగేందర్ రావు,పట్టాపురం యాకాంతం గౌడ్, జిల్లా నాయకులు చీమల బిక్షపతి,పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,మండల యూత్ నాయకులు బోట్ల మధు, నారాయణపురం మాజీ ఉపసర్పంచ్ బొమ్మెర లింగమూర్తి,కల్లెడ వార్డు మెంబర్ లు చిరుత విజయ్,దోమ్మటి రాజు,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జలం - జీవన జ్యోతి

**మంజుల పత్తిపాటిలి**

**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

నిశీధిలోనూ వినిపించే నిశ్శబ్ద గానం---
అది జలధారల మృదుస్పర్శ;
చుక్కగా పడి నేలను తాకే వేళ,
భూమి హృదయం హర్షంతో కొట్టుకుంటుంది।
అదృశ్యంగా సాగిపోతున్న ప్రతి చుక్కలో,
అనంతకాలపు ఆశలు దాగి ఉంటాయి;
దాన్ని అర్థం చేసుకున్న మనసే మహోన్నతం,
దాన్ని వృధా చేసిన వేళ కాలమే ప్రశ్నిస్తుంది।
వెలుగు చూడని విత్తనాలకైనా జీవం ఇచ్చేది,
నిశ్శబ్దంగా జారే నీటి కరుణ;
ఆ కరుణను కాపాడే చేతులే,
భవిష్యత్తు వేదికను నిర్మించే శిల్పులు।
ఎండిన నేలపై పగుళ్లు పడిన వేళ,
ఆర్తనాదం వినిపించేది ప్రకృతిదే;
ఆ స్వరం అర్థం చేసుకున్న మనిషి,
జలాన్ని దేవతగా భావించి కాపాడతాడు।
ఇంటి తలుపు దగ్గర జారే ఒక చుక్కనుంచి,
ప్రపంచపు ప్రవాహాల వరకూ---
సంరక్షణ అనే ఒక చిన్న నిర్ణయం,
విశాలమైన మార్పుకు మార్గదర్శకం అవుతుంది।
జలమే కాదు---మనసాక్షి కూడా అదే,
దాన్ని కాపాడటం అంటే మనల్ని మనం కాపాడటం;
చుక్కను దాచిన వేళ చరిత్ర నిలుస్తుంది.
ప్రకృతికి మనం ఇచ్చే అతి పెద్ద కానుక 'నీటి సంరక్షణ
నీటిని ప్రతి ఒక్కరూ ఆదా చేయాలని కోరుకుంటూ...



రచన: మంజుల పత్తిపాటి
చరవాణి 9347042218

## రైతు ఉత్సవాల్లో లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమం నిర్వహణ



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి,** ప్రజా పాలనలో రైతు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట్ జిల్లా నర్మెట్ట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదల, టీజీ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు ఫామ్ ఆయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, గోధుర్ రైతు వేదికల వద్ద లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పలు గ్రామాల రైతులు రైతు వేదికల నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. రైతు సంక్షేమ పథకాల అమలు పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, వర్షకొండ సర్పంచ్ పోనాకంటి వెంకట్, ఏఈఓలు వినోద్, సాగర్, రవళిక, సాయికృప, ప్రజాప్రతినిధులు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు

# మరో సారి భువనగిరి ఎమ్మెల్యే గా కుంభం గెలుపు కొరకు కృషి చేస్తా

**నూతన డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్**



**భువనగిరి,మార్చ్ 22సామాజిక తెలంగాణ** భువనగిరి పట్టణం లోని వివేరా హోటల్ లొ పీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం లొ ముఖ్య అతిధిగా పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, ఎండీ మాజహర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ నియామక పత్రాన్ని,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య ఎంపీ,చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భం గా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్ మాట్లా డుతు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్య,మంత్రి రేవంత్ రెడ్డి కి పీసీసీ,అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,డీసీసీ అధ్యక్షు లు బిర్లా ఐలయ్య కి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా భువనగిరి,అభివృద్ధి ప్రధాత కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వం లో ఎల్లప్పుడు సేవజేస్తూ,జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ప్రజ పాలన కార్య క్రమాలు,ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వం బలుపేతంగా కృషి చేస్తానని నియోజక వర్గంలో,కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజుల్లో, భువనగిరి అసెంబ్లీ స్థానాన్ని,మరోసారి గెలిపించే విధంగా కృషి చేస్తానని నాపై బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేసే నిబద్ధ నిబద్ధత గల క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా,ఈరోజు మహేష్ కుమార్ గౌడ్,చేతుల మీదుగా ప్రతి కార్యకర్త జిల్లా కార్యవర్గ నియమక పత్రాన్ని అందుకో వడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

**నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**శివ్వంపేట/సామాజిక తెలంగాణ** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామంలో సీసీ (కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. గుండ్లపల్లి గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో పరిశు భ్రత పెరగడంతో పాటు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత నర్సింలు,శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,లక్ష్మీకాంతం,దంతాలపల్లి సర్పంచ్ మమత ఆంజనేయులు,గోమారం సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, దొంతి శ్రీనివాస్,వార్డు సభ్యులు, వినోద్, సత్యనారాయణ,దత్తు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ టీచర్ యూసుఫ్ గారిని పరామర్శించిన లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి

**నిరంజన్ రెడ్డి.**





**సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి.** వనపర్తి పట్టణం3 వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ యూసుఫ్ గారికి ఆరోగ్యం బాలేనందున వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లిమాజీ మంత్రి వెంటజిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, వెంకట్ సాగర్, ఇమ్రాన్, అలీ భాయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం 23-3-2026

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రివర్యులు







**సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి.**
వనపర్తి పట్టణం 10,వ, వార్డుకి చెందిన,విఅర్ఏ శరవంద గారి మనుమడి రేయన్ష్ మొదటి పుట్టిన రోజు,సితార గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో వేడుకకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం 11,వ, వార్డులో జరిగిన పెద్దమందడి మండలం, మనిగిల్ల గ్రామానికి చెందిన వాస్తవ్యులు పుల్లయ్య - సీతమ్మ గారి దంపతుల ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు. మాజీ మంత్రి గారి వెంటనాయకులు కౌన్సిలర్ స్వాతి హరిబాబు, సర్పంచ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటసాగర్ చిట్యాల రాము, పెద్దముక్కల రవి, వెంకటేష్ గౌడ్, గంగ ప్రసాద్, నాగరాజు, కావలి రవి, రామస్వామి, మన్యం, తదితరులు

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మద్దిశెట్టి సామేలు



**సామాజిక తెలంగాణ మార్చి 22 మహబూబాబాద్**
మహబూబాద్ జిల్లా ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మద్దిశెట్టి సామేలు తన టీంతో కలిసి మహబూబాబాద్ లోని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. హుస్సేన్ నాయక్తండ్రి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే పరమపదించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టీం, కామేపల్లి మండల టీం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీం సభ్యులు పాల్గొన్నారు.ఖమ్మం నుండి పుట్టబంతి హరిబాబు, ఈదుల రవి, కామేపల్లి నుండి సురేష్ నాయక్, పలగాని శ్రీనివాస్ గౌడ్, రంగు మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమిలి

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన

**సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి**



**సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి22**
దోమ మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఉధన్‌రావు పల్లి నుండి ఎల్లమ్మ తల్లి దేవాలయం వరకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ జకాటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని యాదయ్య,గొల్ల రమేష్, దుద్యాల మల్లేష్ యాదవ్, బెస్త లక్ష్మణ్, బోయిని బిచ్చయ్య, జాకారం నారాయణ, పుట్టి అంజిలయ్య, గొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.రిటైర్డ్ టీచర్ యూసుఫ్ గారిని పరామర్శించిన లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి. వనపర్తి పట్టణం3 వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ యూసుఫ్ గారికి ఆరోగ్యం బాలేనందున వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లిమాజీ మంత్రి వెంటజిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, వెంకట్ సాగర్, ఇమ్రాన్, అలీ భాయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కి కృషి చేయండి

**మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి**

**ఎప్పుడు తండ్రి కొడుకులు ఊరి అభివృద్ధి గురించి చెప్పడం**

**వాస్తవంగా ఊరి ప్రజలు కట్టుకున్న పుణ్యం పీసీసీ అధ్యక్షులు**



**భువనగిరి,రూరల్ మార్చ్ 22సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణం లోని వివేరా హోటల్ లొ డీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ ప్రదేశ్,పీసీసీ,అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.వారికి స్వాగతం పలికి,పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా,కలిసిన తిమ్మాపురం,గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,భువనగిరి మాజీ,సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి ఈ సందర్భంగా తిమ్మాపురం,గ్రామస్థులకు రావాల్సిన నిధులు ముఖ్య మంత్రి తో మాట్లాడి, మంజూరు చేయాలనీ అన్నారు.అదే విధంగా గ్రామ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పీసీసీ అధ్యక్షులు తండ్రి కొడుకులకు ఎప్పుడు కూడ అభివృద్ధి గురించి ఆలోచన చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. తప్పకుండా తిమ్మాపురం గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని ఇట్టి విషయాన్నీ,సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## ఆధునిక పద్ధతులతో వ్యవసాయాన్ని లాభసాటి గా మార్చు కావాలి

**నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్.**





**సిరోల్ మార్చి 22 సామాజిక తెలంగాణ):**
రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగించుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలిని ఆత్మ కమిటీ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. సీరోల్ మండలం మొన్నెగూడెం గ్రామ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి చాయరాజ్ అధ్యక్షతన జరిగిన రైతులు శాస్త్రవేత్తతో ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి, యూరియా తక్కువ మోతాదులు వాడడం, పచ్చ రొట్టె వేసుకోవడం, రైతులందరూ ఒకే పంట కాకుండా వేరువేరు రకాలు సాగు చేయడం లాంటి పద్ధతులను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలతో సాగును సాంప్రదాయ పద్ధతిలో కాకుండా ఆధునిక పద్ధతులతో లాభదాయకంగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారీని బి సరిత, జిల్లా హార్టీ కల్చర్ అధికారి మరియన్న, డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, మల్యాల శాస్త్రవేత్త క్రాంతి కుమార్, సర్పంచ్ కొండపల్లి లక్ష్మి కరుణాకర్ రెడ్డి, ప్రతాపని బిక్షమయ్య, కామ సంజీవరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## రియల్ ఎస్టేట్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా జలగం సత్యం గౌడ్



**సూర్యాపేట : మార్చి 22, (సామాజిక తెలంగాణ)**
తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సూర్యాపేట పట్టణానికి చెందిన జలగం సత్యం గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో జలగం సత్యం గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జలగం సత్యం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన అసోసియేషన్ నాయకులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి కొంపల్లి దశరథ, గౌరవ అధ్యక్షులు దేవత కిషన్ నాయక్, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వైన్న శ్రీనివాస రెడ్డి, కోశాధికారి గిరీష్, ఎన్నికల నిర్వహణ అధికారి కొంపెల్లి దశరథతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం



**శాలిగౌరారం, మార్చి 22, (సామాజిక తెలంగాణ):-**
శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కుంభం సత్యనారాయణ కు ఆరోగ్యం బాగులేక పరిస్థితి విషమించడం తో హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొంది శనివారం డిశ్చార్జ్ అయ్యి శాలిగౌరారం లోని తన నివాసానికి చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న జడ్పీహెచ్ఎస్ శాలిగౌరారం 2003 బ్యాచ్ కు చెందిన చిన్ననాటి మిత్రులు ఆదివారం సత్యనారాయణ ను పరామర్శించి 30000 రూపాయల ఆర్థిక సాయన్ని అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబాలకు తమ వంతుగా సాయం చేస్తూ అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2003 బ్యాచ్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తలసానికి ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సుభాష్ నగర్ కైలాష్ నగర్ ప్రెసిడెంట్ భోగి బాలరాజ్



**మార్చ్ 22 వెస్ట్ మారేడ్పల్లి (సామాజిక తెలంగాణ)**
సనత్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ కైలాష్ నగర్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భోగి బాలరాజ్ ఆధ్వర్యంలో 60కారులతో 30 ద్విచక్ర వాహనాలతో సుమారు 300 మందితో కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వగృహానికి వెళ్లారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు ఎమ్మెల్యే తలసానికి భోగి బాలరాజ్ ఆయన కుటుంబ సభ్యులతో కాలనీ వాసులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి గజమాలతో ఆయనను సన్మానించారు ఆయనకు స్వీట్స్ తినిపించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భోగి బాలరాజుకు సోదర సోదరీమణులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఎల్లవేళలా చల్లగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ చక్రవర్తి సాదక్ అలీ ఓం ప్రకాష్ శర్మ ఒమర్ , బెగ్ సాహెబ్, భోగి ప్రియవర్ధన్ , భోగి పృథ్వీరాజ్, పులి సాయి, మంగేష్ ,పుట్టల మోహన్ సుభాష్ నగర్, కైలాస్ నగర్, జయప్రకాష్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై మట్టిని తొలగించాలి



**మందమర్రి మార్చ్ 22 (సామాజిక తెలంగాణ)**
మందమర్రి పట్టణంలోని స్టేషన్ రోడ్ లో ఇటీవల మరమ్మతులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది రోడ్డుపై మట్టిని అలాగే వదిలివేయడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది, మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులను చేపట్టారు.అనంతరం తీసిన మట్టిని రోడ్డు పక్కనే ఉంచడంతో వాహనదారులకు రోడ్డుపై ఉన్న మట్టి వల్ల వాహనాలు అదుపుతప్పి పడిపోయి గాయాల పాలవుతున్నారు. అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి రోడ్డుపై ఉన్న మట్టిని, పైపులను తొలగించాలని మునిసిపల్ అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సామాజిక తెలంగాణ

సోమవారం 23-3-2026

# వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న

**సందర్భంగా గండీడ్ మండలంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో మహా పాదయాత్ర**



**గండీడ్ మార్చ్ 22 (సామాజిక తెలంగాణ)** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం భారత దేశ స్వాతంత్రానికి ఉద్యమానికి ఊపిరిగా నిలిచి బెంగాల్ విభజనను అడ్డుకున్న వందేమాతర గేయం ఆ తర్వాత భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద ఉద్యమంగా నిలిచి స్వదేశీ ఉద్యమం విదేశీ వస్తు బహిష్కరణ స్వదేశీ వస్తువుల వాడకం బ్రిటిష్ సైనికులు అధికారులపై తిరుగుబాటుకు ఈ వందేమాతర గేయం ఎంతగానో ఉత్తేజితంగా నిలిచినది అందుకొరకు బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు యువజన సంఘాల నాయకులు మహిళలు చిన్నారులు ఉద్యోగులు వందలాది మంది ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది, జానంపల్లి గేట్ నుండి కప్లాపూర్, గొల్లగడ్డ,రంగారెడ్డిపల్లి, సర్కార్ పేట్, రెడ్డిపల్లి, గండీడ్, అంచన్ పల్లి, కొమిరెడ్డిపల్లి దేశాయిపల్లి, నంచర్ల గేటుకు ర్యాలీలో చేరుకున్న వందలాది మంది పాల్గొని భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలతో హోరెత్తించారు వందేమాతరం అనేది నినాదం కాదని వందేమాతరం ఇదొక భారతదేశ జాతీయ ఐక్యతకు ఓ చిన్నమని ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన శ్రీ లక్ష్మీకాంత్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, గిరమోని శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కొమిరే లక్ష్మయ్య, శంకర్ నాయక్ మాజీ ఎంపీటీసీ కటికే వెంకటేష్, ప్రొఫెసర్ రాజశేఖర్, కర్ణ శ్రీనివాస్, గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు మూస నర్సింహులు, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, నరహరి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్కయ్య, బాలయ్య గౌడ్, నర్సింలు, బద్వేశ్వర్, సంటెం వెంకటయ్య, సల్కర్ పేట్ సర్పంచ్ హేమలత పవన్ కుమార్, రెడ్డిపల్లి సర్పంచ్ గొల్ల సత్యమ్మ సాయిలు, చంద్రశేఖర్, నెహ్రూ కొమిరెడ్డిపల్లి సర్పంచ్ సుజాత ఆంజనేయులు, రెడ్డిపల్లి స్వయం ప్రకాష్, ఎం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి,మహిపాల్ గౌడ్, జోగు కృష్ణ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, పల్లె మైపాల్ రెడ్డి, గండీడ్ రఖం కేశవులు, రెడ్డిపల్లి బోయిని కృష్ణయ్య, బండారి రఘు, మరియు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సర్పంచులు యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నేత్రదాత అనసూర్యకు ఘన నివాళి - సంస్మరణ సభలో అవయవ దానంపై అవగాహన





**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 22 మార్చ్** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కోరపెల్లి రోడ్‌లో నేత్రదాత కీర్తిశేషులు రావికంటి అనసూర్య (88) సంస్మరణ సభను వారి నివాసంలో కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించిన ఫౌండేషన్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులను అభినందించారు. మార్చి 8, 2026న వృద్ధాప్యంతో కన్నుమూసిన అనసూర్య గారు తన నేత్రాలను దానం చేయడంతో ఇద్దరికి చూపు ప్రసాదించబడింది. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. నరహరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అవయవ దానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె కుమారులు రావికంటి కృష్ణమూర్తి, రవీందర్, వెంకటేశ్వర్లు మరియు కుమార్తెలు తాటి పెల్లి అండాలు, భూపతి పద్మకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, బచ్చువీ లింగం, వంగల రమేష్ తదితరులు, యోగా సభ్యులు పాల్గొన్నారు

# కుశ్వాహా సమాజానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా

**: టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ డా. కోట నీలిమ**




**మార్చ్ 22 బాలానగర్ (సామాజిక తెలంగాణ)** కుశ్వాహా సమాజానికి అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడతానని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. కుశ్వాహా సమాజ్ హైదరాబాద్ వారు నిర్వహించిన సామ్రాట్ అశోక చక్రవర్తి జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. ఈ క్రమంలో కుశ్వాహా సంఘం వారు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రగుప్త మౌర్య, అశోక చక్రవర్తి ఒంటిచేత్తో అఖండ భారత్ ను స్థాపించి పాలించారని గుర్తు చేశారు. సామ్రాట్ అశోక చక్రవర్తి భారత చరిత్రలో శాంతి, ధర్మం, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలో న్యాయం, సామరస్య విలువలను బలపరచడంలో ఆయన చూపిన మార్గం నేటికీ ప్రేరణగా నిలుస్తోందన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, శాంతి వంటి విలువలు పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమని అయన వివరించారన్నారు. యువత సామ్రాట్ అశోక చక్రవర్తి ఆలోచనలు, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని ఏకం చేయడంలో, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో కుశ్వాహా సమాజ్ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం కుశ్వాహా సమాజ్ ఎప్పటికప్పుడు ముందుండి పోరాడిందని.. దేశ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భవిష్యత్ లో కూడా సమాజ అభివృద్ధికి, ఐక్యతకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుశ్వాహా సమాజానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని, వారి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కుశ్వాహా సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం, పార్టీ తరఫున పూర్తి సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్రికాల మనోజ్ కుమార్, సత్తర్ సింగ్, ఇతర కుశ్వాహా సమాజ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యం విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దు మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



**మార్చి 22 వెస్ట్ మారేడ్పల్లి (సామాజిక తెలంగాణ)** కల్తీ తో కూడిన ఆహార పదార్థాలు, కాలుష్యపూరితమైన వాతావరణం వంటి కారణంగా అనేక రకాల అనారోగ్య సమస్యలు ఏర్పడుతుతున్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 47 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 20,01500 రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన వైద్యం చాలా ఖరీదుగా మారిందని, దీంతో అనేకమంది పేదలు, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం పొంది మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, టి. మహేశ్వరి, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు లలిత, గందే నాగులు, శ్రీహరి, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, ఖలీల్, శేఖర్, ఆరీఫ్, కూతురు నర్సింహ, ప్రేమ్, గోపిలాల్ చౌహన్, కట్టా బలరాం, కొత్తూరు వెంకట్, హరిసింగ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ఆదుకున్న ఆలయ ఫౌండేషన్. గ్రామంలో ప్రశంసలు

**నిరుపేద కుటుంబానికి అండగా ఐఏఎస్ నరహరి**



**వీణవంక, మార్చ్ 22 సామాజిక తెలంగాణ పత్రిక** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మరోసారి దుఃఖంలో మునిగిపోయింది. కొత్తగట్టు సదానందం మంగలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో, వారి చిన్నారి అనారోగ్యంతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. ఈ కష్టసమయంలో ఐఏఎస్ అధికారి నరహరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆలయ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించింది. బాధలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంత ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వికలాంగులకు జైపూర్ ఫుట్‌లు, వయోవృద్ధులకు వీల్‌చైర్లు అందించడం, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో గత పది సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని వివరించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత ఉద్యోగంలో ఉన్నప్పటికీ, స్వగ్రామానికి సేవ చేయాలనే తపనతో ఐఏఎస్ నరహరి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత శివాలయం గుడి చైర్మన్ పల్లెబోయిన రాజ్‌కుమార్ యాదవ్, అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల సోను, బూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన

**యాచారం మండలకాంగ్రెస్ పార్టీ ప్రధానం కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్**



**యాచారం సామాజిక తెలంగాణ న్యూస్ మార్చి 22** యాచారం మండలంమాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఎం ఆర్ పి ఎస్ మంద లింగం అకాల మరణం తో అతని కుటుంబానికి 10,000/- పదివేల రూపాయలు హార్దిక సహాయం చేసిన యాచారం మండలం ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ మంచి మిత్రుని కోల్పోయామంటూ అతని పార్థిహ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారుభవిష్యత్తులో అతని కుటుంబానికి అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ కృష్ణకాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కప్పాటి యాదయ్య చిన్నోళ్ల యాదయ్య మాల్ గ్రామపంచాయతీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శ్రీరామనవమి వేడుకలకు కోటి గోటి తలంబ్రాలు సమర్పణ - భక్తి పరవశంలో ఇల్లంతకుంట ఆలయం





**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 22 మార్చ్**

మార్చి 22, 2026 ఆదివారం రోజున ఇల్లంతకుంట దేవాలయంలో శ్రీరామదాసు భక్త మండలి, చెల్పూర్ ఆధ్వర్యంలో ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కోసం కోటి గోటి తలంబ్రాలను ఘనంగా సమర్పించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఈ భక్త మండలి సభ్యులు సేంద్రియ పద్ధతిలో పండించిన వరి ధాన్యాన్ని పూజలు నిర్వహించి, నియమ నిష్ఠలతో గోటితో ఒలిపించి గత పది సంవత్సరాలుగా భద్రాచలం మరియు ఇల్లంతకుంట దేవాలయాలలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవాలకు సమర్పించడం విశేషం.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సమక్షంలో వేద పండితులకు తలంబ్రాలు అందజేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో తిరుపతి, రేగూరి కిరణ్ రెడ్డి, అంకిరెడ్డి రవి, బైరగాని జైపాల్, వేణు సింగ్, రంగాచారి, అన్నపూర్ణతో పాటు ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సభ్యులు కండెం వేణు, కాసం నగేష్, పద్మజ, జ్యోతి, పద్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరుస మరణాలతో వణికిన గ్రామం. "కీడు సోకింది" అంటూ ఊరు ఖాళీ





**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 22 మార్చ్**

గ్రామంలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న మరణాలు స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. కొన్ని రోజుల వ్యవధిలోనే పలువురు వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంతో గ్రామంలో కలవరపాటు నెలకొంది. ఈ సంఘటనలను అపశకునంగా భావించిన గ్రామస్తులు "గ్రామానికి కీడు సోకింది" అనే నమ్మకంతో ఊరిని తాత్కాలికంగా విడిచిపెట్టారు. భయంతో గ్రామం బయటకు వెళ్లిన ప్రజలు పొలాల వద్ద, గ్రామ సరిహద్దుల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకుని అక్కడే వంటలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో ఉండటానికి కూడా చాలామంది భయపడుతున్నారు. గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ ఉప సర్పంచ్ బీరేందర్ మ్యాక వార్డు సభ్యులు. పెద్దలు, స్థానిక పూజారులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామానికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు.

## నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన శ్రీ శాలిహవన చక్రవర్తి గారి జయంతి

**సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం**





**నల్గొండ బ్యూరో మార్చ్ 22 /సామాజిక తెలంగాణ/**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావుల ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు..

# ఐఎన్టియుసితో కార్మికుల సమస్యలు పరిష్కారం

**ఐఎన్టియుసి నాయకులు దేవి భూమయ్య,కాంపల్లి సమ్మయ్య.**



**మందమర్రి మార్చి 22, (సామాజిక తెలంగాణ):** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు జరిగిరెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ ఏఒక్క కార్మికుల సమస్యలను పరిష్కరించలేక పోయిందని ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య కాంపల్లి సమ్మయ్య ఆరోపించారు. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐఎన్టీయూసీ తోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని,గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ యాజమాన్యంతో కుమ్మక్కై సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవకాశం ఉన్నటువంటి స్ట్రక్చర్ మీటింగులను బహిష్కరించి కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. సమస్యలు పరిష్కరించలేని ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ సంఘం మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే కార్మికుల సమస్యలు పరిష్కరించబడటం లేదని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని,ఐఎన్టీయూసీ అగ్ర నాయకులు జనక్ ప్రసాద్ ప్రభుత్వంతో మరియు సీఎన్ఎండి అధికారులతో చర్చలు జరిపి 35 సంవత్సరాలు ఉన్న సర్వీసును 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా మూసి ఉన్న నైనీ బ్లాకు బొగ్గు గనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపెన్ చేసిందని అన్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పట్టించుకుని స్ట్రక్చర్ మీటింగ్లో పాల్గొని మెడికల్ బోర్డు నిర్వహణ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్,వై సత్యనారాయణ,ఆర్ శ్రీనివాస్,ఓదేలు,పిట్ సుధాకర్,తిరుపతి, సాంబయ్య,బాపు, కన్నయ్య,కిషోర్, తదితరులు,పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం





**రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి..**



**మందమర్రి మార్చి 22: (సామాజిక తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రం లోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.ఆదివారం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ లు మారుతి ప్రసాద్,తుంగపిండి రాజలింగు అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో 200 కోట్ల రూపాయల అంచనా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలోని 8,9 వార్డులలో 13 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మించడం జరిగిందని, శ్రీనివాస గార్డెన్ నుండి అమ్మ గార్డెన్ వరకు 1కోటి 80 లక్షల రూపాయలతో హైమాస్ లైట్ల ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని,30 రోజులలో నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు,చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో 51 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారులు నిర్మించి విద్యార్థుల ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా 32 కోట్ల రూపాయల వ్యయంతో మున్సిపల్ పరిధిలో రహదారులు, మురుగు కాలువలు,లైటింగ్, త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంటర్నల్ పైప్ లైన్ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందని, మున్సిపల్ పరిధిలోని డబుల్ ఒక్కొక్క వార్డులో దాదాపు 2 కోట్ల రూపాయల పనులు కొనసాగుతున్నాయని చేస్తున్నట్లు తెలిపారు. క్యాతనపల్లి, చెన్నూర్, మందమర్రిమున్సిపాలిటీలలోని అన్ని వార్డులలో అమృత్ పథకం ద్వారా క్రింద త్రాగునీటిని అందించడం జరుగుతుందని,డిఎంఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో 24 లక్షల మేర విడుదల రూపాయల డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సిసి రహదారి ప్రారంభించడం జరిగిందని,60 లక్షల రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 40 హైమాస్ లైట్లను పట్టణంలో ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయని, అమృత్ పథకం పనులను 6 నెలలలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.హిందువులు, ముస్లింలు,క్రైస్తవులకు ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమృత్ 2.0 ప్రాంతంలో పథకం క్రింద 2 కోట్ల 9 లక్షల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని, 3 నెలల్లో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్యాతనపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, ఓపెన్ జిమ్,కుర్మపల్లి శివారులో రైలింగ్, చే లింక్, ఫెన్సింగ్,బోటింగ్ ఇతర అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేసే విధంగా అధికారుల సమన్వయంతో పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం బోర్ వెల్స్, హైమాస్ లైట్లు ఏర్పాటు దిశగా కృషి చేస్తామని తెలిపారు. సి సి రోడ్డు, 2 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.మందమర్రి మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం కింద చర్యలు తీసుకోవడంతో పాటు ఊరు మందమర్రిలో ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు 2 కోట్ల 31 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డిఎంఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల డిఎంఎఫ్టి. నిధులతో పనులు చేపట్టామని పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా సోలార్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లు తగ్గించడంతో పాటు ప్రజలకు ఉపయోగ కరమైన వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. ఇందులో భాగంగా 21 సోలార్ హైమాస్ లైట్లు మంజూరు చేయబడి పనులుకొనసాగుతున్నాయని తెలిపారు. చెరువులు,కుంటలు,నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటి కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగు తుందన్నారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్,చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు ,తదితరులు, పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి.**

**తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**



(సూర్యాపేట ప్రతినిధి :మార్చి 22, (సామాజిక తెలంగాణ )

రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో జరిగిన అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ జిల్లాల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని దీంతో రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడిన ఎంతోమంది నిరుద్యోగులు కుటుంబ పోషణకు కష్టంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి అన్ని జిల్లాల్లో నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనాలు నిర్మించి కార్యాలయం పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూర్చునేందుకు కుర్చీలు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్ల సౌకర్యం తో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. 5 ఎకరాల లోపు వెంచర్లు చేసిన ప్రాంతాలలో ఫ్లాట్ నెంబర్లతోనే రిజిస్ట్రేషన్ చేసేలా ప్రత్యేక జీవో తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన రాష్ట్రఅధ్యక్షునిగా ఎన్నికైన పంతంగి వీరస్వామి గౌడ్ ను తెలంగాణ వ్యాప్తంగా గల 33 జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

**రాష్ట్ర కమిటీ ఎన్నిక**

రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్ గౌడ్,
రాష్ట్ర గౌరవ సలహాదారులుగా
కుమ్మరి కుంట్ల లింగయ్య, పందిరి మల్లేష్,
రాష్ట్ర అధ్యక్షులుగా పంతంగి వీరస్వామి గౌడ్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాదగాని శ్రీనివాస్ గౌడ్,
రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,
రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నల్ల మాస చంద్రశేఖర్, బండి నాగేశ్వరరావు,బెల్లంకొండ యాదగిరి, రాష్ట్ర కార్యదర్శులుగా ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పర్వతం వెంకటేశ్వర చారి, అమరవాది శ్రావణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలుగా సామల జగ్గారెడ్డి, ఏట సతీష్, మొక్క రాము లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొంపెల్లి దశరథ సమన్వయం చేశారు.

# స్వర్గీయ భాష్యం విజయసారథి మెమోరియల్ అవార్డు

**-అవార్డు గ్రహీత ప్రభాకర్ శర్మను ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్.**






(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామజిక తెలంగాణ పత్రిక ప్రవీణ్ రెడ్డి)మార్చి-22

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో గల యజ్ఞ వరాహ స్వామి ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు.సర్వ వైదిక సంస్థానం వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ శ్రీ భాష్యం విజయసారథి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డు గ్రహీత ప్రభాకర్ శర్మను ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. మొదటగా వరాహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శ్రీ శ్రీ భాష్యం విజయ సారథి సంస్కృతంలో రాసిన సుమారు 100 పుస్తకాలను సంస్కృతంలో ఒకే పుస్తక రూపంలో ముద్రించారు.ఈ పుస్తకాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ నాకు రాజకీయ బిక్షను ప్రసాదించిన ఒక గొప్ప మహా ఆధ్యాత్మికవేత్త భాష్యం విజయసారథి అని వారి ఆశీస్సులతో పాటు యజ్ఞ వరాహ స్వామిచల్లని చూపుతో ఓటమెరుగకుండా ఇప్పటివరకు నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచానని ఇప్పటికీ ఎప్పటికీ వారి ఆశీర్వాదం తనకు ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు.వారు బతికుండగా ఎల్లప్పుడూ యజ్ఞ వరహక్షేత్రం అభివృద్ధి మాత్రమే కోరుకునే వారని గుర్తు చేసుకున్నారు.ఈ ఆలయానికి చేరుకునే మార్గాన్ని శ్రీ భాష్యం విజయసారథి మార్గ్ గా నామకరణం తన చేతుల మీదుగా నామకరణం చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అదేవిధంగా నగరంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల యందు నిర్మించే కళా వేదిక ముందు వారి విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. వారి పేరు మీద మెమోరియల్ అవార్డు తీసుకుంటున్న ప్రభాకర్ శర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు బిఆర్ఎస్ నగర అధ్యక్షులుచల్ల హరిశంకర్,మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,యజ్ఞవరహా స్వామి ఆలయ అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కొండపాకలో దేవాలయాలపై దొంగల బీభత్సం

**రూ. 2.5 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు అపహరణ**

**గ్రామంలో భయాందోళన భక్తుల్లో ఆగ్రహం**





వీణవంక, మార్చ్ 22 సామాజిక తెలంగాణ పత్రిక

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కొండపాక గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు. ఒకే రాత్రిలో గ్రామంలోని రెండు దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడటంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది.గ్రామానికి చెందిన పెద్దమ్మతల్లి ఆలయంలో నిన్న రాత్రి దొంగలు చొరబడి బంగారం, వెండి కన్ను, అలాగే సుమారు రూ. 18,075 నగదును అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే విధంగా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కూడా చోరీ జరిపి అర్ధతులం బంగారం ముక్కుపుడకను ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఈ రెండు దేవాలయాల్లో జరిగిన చోరీల్లో మొత్తం సుమారు రూ. 2 లక్షల 50 వేల విలువైన బంగారం, వెండి, నగదు దొంగిలించబడినట్లు అంచనా వేస్తున్నారు. ఒకే రాత్రిలో వరుసగా రెండు దేవాలయాల్లో చోరీలు జరగడం గ్రామంలో కలకలం రేపుతోంది.దేవాలయాలపై దాడులు జరగడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే దొంగలను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో భద్రతా చర్యలను పెంచాలని కోరుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలి పారు

# సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు తయారు చేస్తున్న పద్మశాలి సంఘం.

**- ఎస్ఎస్ జయరాజుకు ఘనంగా సన్మానించారులి**



భద్రాచలం , మార్చ్ 22 ( సామాజిక తెలంగాణ )

దక్షిణయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్యకు ప్రతి ఏటా భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి చేనేత కళాకారులు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తయారుచేసి సీతారాములకు సమర్పిస్తున్నారు. సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఎక్స్ చైర్మన్ ఎస్ఎస్ జయరాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పట్టు వస్త్రాలు తయారుచేసి సమర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాచలంలోని పద్మశాలి సంఘం నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ జయరాజు కి ఘనంగా సన్మానించారు. పొట్టబత్తుల సత్యనారాయణ,భద్రాచలం పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు. డి వెంకటేశ్వరరావు, వి రమేష్, పి రవీందర్, జి రాజు, ఈ సూరిబాబు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని పద్మశాలి సంఘానికి అత్యున్నత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

# ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా

**చందన చెరువు శుద్ధి కై కదిలిన జిహెచ్ఎంసి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు**




హైదరాబాద్, మార్చి 22, సామాజిక తెలంగాణ:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నేడు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బడంగ్పేట్ సర్కిల్ 16 శంషాబాద్ జోన్ లో జిల్లెల్లగూడ చందన చెరువు శుద్ధి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సరస్వతి, అధికారులు అభినవ్ డిఈఈ, ఏఈ గంగా ప్రసాద్ సానిటరీ వేస్ట్ మేనేజ్మెంట్, డాక్టర్ ప్రవీణ్ ఏఎమ్ఓహెచ్, ఓఎంటమాలజిస్ట్ ఏ రవీంద్రనాథ్ రెడ్డి, తదితరుల పర్యవేక్షణలో జిహెచ్ఎంసి ఇబ్బంది, టెక్కి రైడ్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు చందన చెరువులోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్తను స్వచ్ఛ ఆటోకు వేయాలి, ఎక్కడ పడితే అక్కడ వేయకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కీ ఫౌండర్ రాఘవేందర్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# రాయికోడ్ మండలానికి చెందిన మైనార్టీ నాయకుడు రఫిక్ కుమారుడు ఆసాద్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖద మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ**



సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు మార్చ్ 22

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలానికి చెందిన మైనార్టీ నాయకుడు రఫీక్ కుమారుడు ఆసాద్ జన్మదిన వేడుకలుసంగారెడ్డి జిల్లా లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది.ఈ వేడుకలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా ఆసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసాద్‌కు ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీక్, బాలయ్య, వీరేశం, మైనార్టీ నాయకులు తదితరులు

# ప్రజల దాహార్తి తీర్చడమే పరమావధి ఎమ్మెల్యే జీఎంఆర్

**తెల్లాపూర్‌లో కోటే హరీష్ ఆధ్వర్యంలో 5 చలివేంద్రాల ప్రారంభం**







**సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న బాటసారుల దాహార్తిని తీర్చేందుకు తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో బిఆర్ఎస్ యువ నాయకుడు కోటే హరీష్ అభినందనీయమైన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు ప్రధాన కేంద్రాలలో కోటే హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటే హరీష్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని మరియు మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**యువతకు స్ఫూర్తిప్రదాత కోటే హరీష్ ఎమ్మెల్యే ప్రశంసలు**
చలివేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టడంలో కోటే హరీష్ ఎప్పుడూ ముందుంటారు. ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం గొప్ప సంస్కారం. హరీష్ లాంటి సేవా దృక్పథం కలిగిన యువ నాయకులు మన నియోజకవర్గానికి ఎంతో అవసరం. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజల మనిషిగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే ఆశీస్సులే మాకు బలం కోటే హరీష్**
అనంతరం కోటే హరీష్ మాట్లాడుతూ తన పిలుపును మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మా నాయకుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా సేవ చేయడమే నా లక్ష్యం. ఎమ్మెల్యే నిరంతర సహకారం, ఆశీస్సులతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాను. ఈ చలివేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు కొంచెమైనా ఊరట లభిస్తుందని ఆశిస్తున్నాను. సహకరించిన ప్రతి బిఆర్ఎస్ నాయకుడికి, మిత్రులకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెల్లాపూర్ యువకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన హెల్పింగ్ హాండ్ అసోసియేషన్



**దేవరకొండ/ సామాజిక తెలంగాణ /మార్చి 22,**
దేవరకొండ పట్టణం జంగాల కాలనీ కీ చెంది న దువ్వ ప్రవీణ్ కుమార్ కూతురు దువ్వ భావనకు 5 సంవత్సరాలు అనే చిన్నారికి కడుపులో మొత్తం ఇన్ఫెక్షన్ అవడంతో గత 15 రోజుల క్రితం హాస్పటల్లో అపెండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. తల్లిదండ్రులు పేదవాళ్లు కావడంతో చిన్నారికి ఆపరేషన్ ఖర్చుకు సంబంధించిన ఖర్చు ఎక్కువ అవ్వడంతో ఇబ్బందుల్లో ఉన్న దువ్వ ప్రవీణ్ కుమార్ కు హెల్పింగ్ అండ్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం తన ఇంటికి వెళ్లి రూ. 10000 ల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## సిద్దిపేటకు తరలి వెళ్లిన మండల కాంగ్రెస్ నాయకులు





**మందమర్రి మార్చి 22 (సామాజిక తెలంగాణ)**
సిద్ధిపేటలో ఆదివారం నిర్వహించిన సీఎం సభకు మందమర్రి మండలంలోని కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సిద్ధిపేటలో ఆదివారం నిర్వహించిన నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలో శేక్షావలి ఉరుసు మహోత్సవం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్





**సామాజిక తెలంగాణ పత్రిక మార్చి 22:**
జోగులాంబ గద్వాల్ ఐజ పట్టణంలోని తుంకుంట రోడ్డులో వెలసిన హాజరత్ శేక్షావలి దర్గా ఉరుసు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు గౌరవ మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!
మతాలకు అతీతంగా, పట్టణ ప్రజలందరూ కలిసిమెలిసి, మత సామరస్యానికి ప్రతీకగా ఈ ఉరుసు ఉత్సవాలను జరుపుకోవడం సంతోషదాయకమని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో శ్రీ తిరుమలేష్ (1వ వార్డు కౌన్సిలర్), శ్రీ రజాక్ (2వ వార్డు కౌన్సిలర్), శ్రీ మౌలా (మాజీ కౌన్సిలర్), శ్రీ మాస్టర్ మధు (దీ=కా పార్టీ పట్టణ అధ్యక్షులు), అశ్వ పెద్దయ్య గారు (7వ వార్డు ఇంచార్జ్), మున్సిపల్ చైర్మన్ గారి మిత్రబృందం, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు

**ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈరోజు సిద్ధిపేట జిల్లా లో పర్యటించారు.**

**- ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు**

**- పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ని ప్రారంభించారు**

**- నర్మెట్టలో ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ప్రారంభించి రాష్ట్ర రైతులకు అంకితం చేశారు.**

**- దీంతో పాటు రిఫైనరీ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.**





**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**
నర్మెట్టలో నిర్వహించిన "రైతు ఉత్సవాలు" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు భరోసా నిధుల విడుదల, రిఫైనరీతో పాటు పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం రాష్ట్ర అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు దోహదపడతాయి. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి నిబద్ధత మరోసారి స్పష్టమైంది. రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడం అభినందనీయం. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే ఈ విధానాలకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాను. తెలంగాణ రైతాంగానికి మేలు చేసే ఈ కార్యక్రమాలు మరింత విస్తరించి, ప్రతి రైతు కుటుంబానికి లబ్ధి చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. వీటితో పాటు సిద్ధిపేట జిల్లాలో రూ. 775.72 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు



ముఖ్యమంత్రి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు .

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ . అక్కడ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులను విడుదల చేశారు.

**సిద్ధిపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు :-**

రూ. 300 కోట్లతో నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం.

రూ. 141.34 కోట్లతో సిద్ధిపేట మున్సిపాలిటీలో నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులకు శంకుస్థాపన.

రూ. 78 కోట్లతో ఎన్సాన్‌పల్లిలో జిల్లా జైలు భవనం ప్రారంభోత్సవం.

రూ. 15 కోట్లతో ఎన్సాన్‌పల్లిలో 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రి ప్రారంభోత్సవం.

రూ. 3.60 కోట్లతో ఎన్సాన్‌పల్లిలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ప్రారంభోత్సవం.

రూ. 1.43 కోట్లతో నంగునూరు మండలం గట్లమల్యాలలో PHC భవనం ప్రారంభోత్సవం.

రూ. 1.43 కోట్లతో సిద్ధిపేట మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్ లో నిర్మించిన UPHC భవనం ప్రారంభోత్సవం.



గజ్వేల్ నియోజకవర్గంలో శంకుస్థాపనలు/ ప్రారంభోత్సవాల

రూ. 200 కోట్లతో కొండపాకలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన.

రూ. 16.62 కోట్లతో మర్కూక్‌లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో అదనపు మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన.

రూ. 8.65 కోట్లతో మర్కూక్‌లో సమీకృత మండల కార్యాలయాల సముదాయం (IOC) ప్రారంభోత్సవం

రూ. 9.65 కోట్లతో జగదేవ్‌పూర్‌లో సమీకృత మండల కార్యాలయాల సముదాయం (IOC) ప్రారంభోత్సవం.

ఈ సందర్భంగా మరోసారి ముఖ్యమంత్రి కి, సంబంధిత శాఖల అధికారులకు, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ ను కలిసిన కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల మార్చి 22, (సామాజిక తెలంగాణ);**
మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలోని హరిత హోటల్ కు విచ్చేసిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారంమర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# గరికపాటి నరసింహారావు మాటలు పేద విద్యార్థుల హక్కులను అవమానిస్తూ రాజ్యాంగ విలువలకు విఘాతం

**ఉస్మానియా యూనివర్సిటీ /హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మార్చ్ 22**

ఇటీవల గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. "ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టడమేంటి?", "వారి భోజనం వారే తెచ్చుకోవాలి", "లేకపోతే చదువు మానేయమనండి","భోజనం పెట్టి పుస్తకాలు ఇచ్చి చదవమంటే చదువుతాడా ? మంచిగా శోభనం పెళ్లికొడుకులా మంచం ఎక్కి కూర్చుంటాడు", "నీ డబ్బులు పెట్టి నువ్వు చదువుకో, నీ అన్నం నువ్వు తిను", "ప్రభుత్వాల దగ్గర డబ్బులు ఉన్నాయా?", "ప్రభుత్వ కర్తవ్యం చదువు చెప్పడం మాత్రమే", "పుస్తకాలు ఇవ్వడం, అన్నం పెట్టడం, యూనిఫామ్ ఇవ్వడం ప్రభుత్వ పని కాదు" వంటి వ్యాఖ్యలు కేవలం అభిప్రాయాలు కాదు, అవి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, ముఖ్యంగా పేద విద్యార్థుల హక్కులను ప్రశ్నించే విధంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉండటమే కాకుండా, సమాజంలో వెనుకబడిన వర్గాల గౌరవాన్ని కూడా దెబ్బతీసేలా ఉన్నాయి.గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని దేశవ్యాప్తంగా చర్చ సాగుతుంది. గరికపాటి నరసింహారావు ఇట్లాంటి వాక్యాలు చేశాడు అంటే ఒకటి భారతదేశం గురించి, భారతదేశంలోని ప్రజల జీవన వాస్తవాల గురించి ఆయనకు అవగాహన లేదని అర్థమవుతుంది. రెండవది సుప్రీంకోర్టు పట్ల, భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేదని ఆయన వ్యాఖ్యలను బట్టి అనిపిస్తుంది. మూడవది ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సంక్షేమ విధానాలపై కూడా అవగాహన లేదని స్పష్టమవుతోంది. ముఖ్యంగా భారతదేశంలోని అణగారిన, అట్టడుగు వర్గాల పేద పిల్లల పరిస్థితులపై కనీస అనుభూతి కూడా లేనట్టుగా ఈ వ్యాఖ్యలు కనిపిస్తున్నాయి."దేశ అభివృద్ధి అంటే రంగుల గోడలు, అద్దాల మేడలు కాదు, పౌరుని యొక్క నైతిక అభివృద్దే నిజమైన దేశ అభివృద్ధి అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు పేర్కొన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజల జీవన ప్రమాణాలు, ముఖ్యంగా పేదల స్థితి మెరుగుపడాలి. అలాంటి పరిస్థితిలో పేద విద్యార్థులకు విద్య అందించడం దేశ నిర్మాణంలో కీలక భాగం. కానీ గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు ఈ నైతిక అభివృద్ధిని నిరాకరించేలా ఉన్నాయి.

భారతదేశంలో మధ్యాహ్న భోజన పథకం అనేది యాదృచ్ఛికంగా వచ్చిన పథకం కాదు. 1925లో మద్రాస్ ప్రాంతంలో ప్రారంభమైన ఈ పథకం, 1960 సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రంలో కుమారస్వామి కామరాజు గారి నాయకత్వంలో విస్తృతంగా అమలు చేయబడింది. పేద పిల్లలు ఆకలితో చదువుకోలేరనే వాస్తవాన్ని గుర్తించిన కామరాజు గారు విద్యతో పాటు ఆహారం కూడా అవసరమని స్పష్టం చేశారు. ఈ దృక్పథమే తరువాత దేశవ్యాప్తంగా పథకంగా మారి, 1995 ఆగస్టు 15న కేంద్ర ప్రభుత్వం "నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ న్యూట్రిషనల్ సపోర్ట్ టు ప్రైమరీ ఎడ్యుకేషన్ -ఎన్.పి.ఎన్. ఎస్.పి.ఈ గా ప్రారంభించింది. ప్రస్తుతం ఇది పి.ఎమ్ పోషణ్ పేరుతో కొనసాగుతోంది. అంటే మిడ్‌డే మీల్స్ పథకం అనేది చారిత్రాత్మకంగా, సామాజికంగా, శాస్త్రీయంగా అవసరమైన పథకం.ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు ఎవరు వెళ్తున్నారు అంటే సమాజంలో అణగారిన, అట్టడుగు వర్గాల పిల్లలే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. ధనిక వర్గాలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నాయి. ఈ కనీస సామాజిక వాస్తవం కూడా గరికపాటి నరసింహారావుకు అర్థం కాలేదంటే అది ఆయన అవగాహన స్థాయిని చూపిస్తుంది. సమాజంలో అట్టడుగున ఉన్న కులాల వారు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు మాత్రమే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారు. దేశవ్యాప్తంగా పి.ఎమ్ పోషణ్ పథకం కింద సుమారు 11 కోట్ల నుండి 12 కోట్ల వరకు పిల్లలు మధ్యాహ్న భోజనం పొందుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో సుమారు 12,500 కోట్ల రూపాయలు ఈ పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు కేవలం 4 నుండి 5 రూపాయల వరకు మాత్రమే ఖర్చవుతుంది. ఈ ఐదు రూపాయల భోజనంపై కూడా గరికపాటి నరసింహారావు ప్రశ్నించడం ఎంత హాస్యాస్పదమో గమనించాలి.2001 నవంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఈ పథకం మరింత బలపడింది. పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు మధ్యాహ్న భోజన పథకాన్ని ఒక న్యాయబద్ధ హక్కుగా గుర్తించింది. పాఠశాలల్లో పిల్లలకు పోషకాహారం అందించడం అనేది ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగమని స్పష్టం చేసింది. "ఆహార హక్కు ఒక ప్రాథమిక హక్కు" అని కోర్టు పేర్కొంది."సమాజం పురోగతి, ఆ సమాజంలో ఉన్న బలహీన వర్గాల స్థితిని బట్టి అంచనా వేయాలి" అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ పథకాలు అమలులో ఉన్నాయి. అమెరికాలో రెండు కోట్ల మంది పిల్లలకు, ఇంగ్లాండ్ లో 20 లక్షల మందికి, జపాన్‌లో దాదాపు 90 లక్షల నుండి కోటి మందికి, సౌత్ కొరియాలో 60 లక్షల మంది విద్యార్థులకు ఉచిత భోజనం అందిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పిల్లలకు సమతుల్య పోషకాహారం అందించేందుకు ఈ పథకాలను అమలు చేస్తున్నారు.యునెస్కో నివేదిక ప్రకారం, పిల్లల ఆరోగ్యం మరియు అభ్యసనంలో పాఠశాల భోజనం కీలక పాత్ర పోషిస్తుంది. సరైన న్యూట్రిషన్ ఉంటేనే విద్యార్థులు సమర్థవంతంగా నేర్చుకోగలరు. అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా సామాజిక తారతమ్యాలు తగ్గుతాయి.

చైల్డ్ లేబర్ నివారణలో కూడా మిడ్‌డే మీల్స్ కీలక పాత్ర పోషించింది. ఆకలి కారణంగా పనికి వెళ్లే పిల్లలను పాఠశాలకు తీసుకురావడంలో ఈ పథకం ఎంతో సహాయపడింది.హెచ్‌ఆర్‌డీ మంత్రిత్వ శాఖ సర్వే ప్రకారం 92% మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. 80% తల్లిదండ్రులు హాజరు, నమోదు పెరిగిందని అంగీకరించారు.గుడ్డు అంశంపై కూడా గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. ప్రతి కోడిగుడ్డులో సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఒమేగా-3, విటమిన్లు, కాల్షియం, వంటి పోషకాలు అందులో ఉన్నాయి. అలాంటి ఆహారాన్ని వ్యతిరేకించడం పిల్లల ఆరోగ్యానికి హానికరం.ఇక్కడ గుడ్డు వెనుక మరొక రాజకీయ కోణం ఉందా అనే చర్చ కూడా సాగుతోంది. కొన్ని సంస్థలు గుడ్డు లేకుండా భోజనం అందించడాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో, గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు ఆ దిశగా ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి."వారి భోజనం వారే తెచ్చుకోవాలి", "చదువు మానేయమనండి" వంటి వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను అవమానించే విధంగా ఉన్నాయి.మరి ప్రభుత్వాలు ఉన్నది ఎందుకు? ప్రజల కోసమే కదా. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం వారి బాధ్యత.మిడ్‌డే మీల్స్ పథకం ఒక సామాజిక సమానత్వ సాధనం. యూనిఫాం విధానం కూడా విద్యార్థుల మధ్య తారతమ్యాలు తగ్గించడానికే తీసుకువచ్చారు.గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు పేద విద్యార్థుల హక్కులను అవమానించే విధంగా ఉండటమే కాకుండా, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యల వెనుక మరేదైనా రాజకీయ లేదా ప్రబుత్వం యొక్క వ్యవస్థపరమైన మద్దతు ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ చట్టపరమైన చర్యలు తీసుకుంటే ఇలాంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో తగ్గే అవకాశం ఉంది.



గరికపాటి నరసింహారావు వంటి వ్యక్తులు మాట్లాడే మాటలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే కావు అవి సమాజంపై ప్రభావం చూపే మాటలు. అలాంటి మాటలు పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కూడా ప్రశ్నించేలా ఉంటాయి. ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యల విషయం కాదు, ఇది రాజ్యాంగ విలువలు మరియు సామాజిక న్యాయం మధ్య జరుగుతున్న పోరాటం.ఈ దేశంలో పుట్టిన ప్రతి చిన్నారి చదవాలి, ఆరోగ్యంగా ఎదగాలి, గౌరవంగా బతకాలి ఇది ఎవరైనా ఇచ్చే దానం కాదు, ఇది భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు. మధ్యాహ్న భోజన పథకం ఆ హక్కును అమలు చేసే ఒక శక్తివంతమైన సాధనం. ఆకలి ఉన్నప్పుడు చదువు ఉండదు, పోషకాహారం లేకపోతే అభివృద్ధి ఉండదు .ఈ ప్రాథమిక సత్యాన్ని నిరాకరించడం అంటే పిల్లల భవిష్యత్తును నిరాకరించడం.గరికపాటి నరసింహారావు "నీ డబ్బులు పెట్టి నువ్వు చదువుకో" అని చెప్పడం ద్వారా, ఈ దేశంలో ఉన్న సామాజిక అసమానతలను పూర్తిగా నిరాకరిస్తున్నారు. ఒక పేద కుటుంబంలో పుట్టిన పిల్లవాడు తన పరిస్థితులను ఎంచుకోలేదు కానీ సమాజం అతనికి సమాన అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. అదే రాజ్యాంగం చెప్పిన సామాజిక న్యాయం.

ప్రభుత్వాల దగ్గర డబ్బులు ఎక్కడ ఉన్నాయి అని ప్రశ్నించే ముందు, ప్రజలే పన్నులు కట్టి ప్రభుత్వాలను నడిపిస్తున్నారని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం అనేది ఒక వ్యాపార సంస్థ కాదు, అది ప్రజల సంక్షేమం కోసం ఉన్న వ్యవస్థ. పేద విద్యార్థులకు అన్నం పెట్టడం, పుస్తకాలు ఇవ్వడం, బట్టలు అందించడం ఇవన్నీ ఖర్చులు కాదు ఇది ప్రభుత్వం యొక్క కర్తవ్యంగా భావించాలి.

పిల్లల ఆకలిని చూసి కూడా స్పందించలేని మనస్తత్వం ఉంటే, ఆ జ్ఞానం సమాజానికి ఉపయోగం ఉండదు. నిజమైన విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం కాదు అది మానవత్వం, సమానత్వం, బాధ్యతను నేర్పాలి. పేద పిల్లల అవసరాలను అపహాస్యం చేయడం జ్ఞానం కాదు, అది సామాజిక బాధ్యత లేకపోవడమే.

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు కూడా తమ పిల్లలకు ఉచిత భోజనం అందిస్తున్నాయి. ఎందుకంటే ఆరోగ్యంగా ఉన్న పిల్లలే మంచి భవిష్యత్తును నిర్మిస్తారు అని, కానీ మన దేశంలో అలాంటి పథకాలను విమర్శించడం వెనుక ఉన్న ఆలోచనలను సమాజం గమనించాలి. గరికపాటి నరసింహారావు గారు నిజంగా సమాజంపై శ్రద్ధ ఉంటే, ఎన్నికల సమయంలో జరిగే అవకతవకలు, పేదల సమస్యలు, నిరుద్యోగం, అసమానతలపై ఎందుకు మాట్లాడరు? ఎందుకు ఎప్పుడూ పేద విద్యార్థులపైనే విమర్శలు కేంద్రీకరిస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం సమాజం అడగాల్సిన అవసరం ఉంది.

ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తి అభిప్రాయాలుగా తీసుకుని వదిలేయలేం. ఇవి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే ప్రయత్నాలు. అలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వాలు స్పందించాలనే వాదన కూడా సమాజంలో బలంగా వినిపిస్తోంది. రాజ్యాంగ విలువలను కించపరచే, బలహీన వర్గాల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.మనము అనుసరించాల్సింది గరికపాటి నరసింహారావు లాంటి వ్యక్తుల అభిప్రాయాలు కాదు,భారత రాజ్యాంగ విలువలను అనుసరించాలి. మనము నిర్మించాల్సింది విమర్శలు, వివక్షలు, అసమానతలతో నిండిన సమాజం కాదు సమానత్వం, న్యాయం, మానవత్వం ప్రధానంగా ఉండే సమాజం. ప్రతి వ్యక్తికి, ముఖ్యంగా పేద పిల్లలకు, గౌరవంతో జీవించే హక్కు ఉందనే భావనను మన ఆలోచనల్లో, మన వ్యవస్థల్లో స్థిరపరచాలి.అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేసే హక్కు కాదు,అది ప్రతి పౌరుడి గౌరవం, ఆహారం, విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక హక్కులు పరిరక్షించబడే వ్యవస్థ. అలాంటి వ్యవస్థలోనే ఈ దేశం ప్రతి పిల్లవాడికి సమాన అవకాశాలు కల్పించే, ఆకలి లేకుండా, అవమానం లేకుండా, గౌరవంతో జీవించే సమాజంగా రూపుదిద్దుకుంటుంది. అదే నిజమైన అభివృద్ధి, అదే రాజ్యాంగ స్ఫూర్తి.

**జంగిలి దర్శన్**
**పిహెచ్డీ రీసెర్చ్ స్కాలర్ ఓయూ**
**డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్**
**సెల్: 9652379132**




**(సామాజిక తెలంగాణ న్యూస్ పి ఏ పల్లి)**

అంతర్జాతీయ అటవీ దినోత్సము బిబి సందర్భంగా అంగడిపేట గ్రామ పంచాయతీ పరిధిలో అటవీ అధికారులు ప్రత్యేక అవగాహన కారక్యమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు అడవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇళ్ళ పరిసరాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి అని, వన్య ప్రాణులను వేటాడిన, అడవులకు నిప్పు పెట్టినా వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. వేసవికాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. మరియు అధికారులు అడవుల సంరక్షణ అందరి బాధ్యతగా భావించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అటవీ సెక్షన్ అధికారులు సి రాములు, డి . రవీందర్ రెడ్డి అటవీ బీట్ అధికారులు
సి శ్రీకాంత్ బాబు, పి నవీన్ కుమార్, బి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం నాయకుల, మత పెద్దల సౌజన్యంతో ... రంజాన్ శుభాకాంక్షలతో అభిమాన నాయకులకు ఘన సన్మానం .

### సిలార్ పాషా గృహంలో అతిథులు, ప్రతినిధులకు ఘన సన్మానం ...

**తల్లాడ మార్చి 22, సామాజిక తెలంగాణ న్యూస్...**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ఆ గ్రామ ముస్లిం నాయకులు,మత పెద్దలు తమ అభిమాన నాయకులను వారి గృహాలకు ఆత్మీయ ఆహ్వానం పలికి సాంప్రదాయ,ఆచార పానీయాలు ( సేమియాలు) అందజేసి వారి ద్వారా ఆశీర్వాదం తీసుకున్నారు . అనంతరం వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని తమ గృహాలకు విచ్చేసిన తమ అభిమాన నాయకుడు నిరంతర ప్రజా శ్రామికుడు.తన జీవితాన్ని రాజకీయానికి అంకితం చేసి,తన 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయంలో స్వతంత్రంగానూ, అధికారికంగానూ ప్రజలకు చేయూతనందించి ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఇటీవల ఎంపీపీగా పదవి



విరమణ పొందిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన అన్నారుగూడెం పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన పంచాయతీ సర్పంచ్ గా గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ గా కొమ్మినేని వెంకటేశ్వరరావులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కాలనీ ముఖ్యులు మాట్లాడుతూ మీ రాజకీయ జీవితం అంచెలంచెలగా ఎదగాలని,ఈ ఐదు సంవత్సరాల కాలంలో మీ యొక్క పరిపాలన దక్షత మరియు పని తీరు ఉన్నతంగా ఉండాలని,ప్రజల్లో ప్రజాక్షేత్రంలోనే మీ ప్రయాణం కొనసాగాలని ఈ సందర్భంగా వారు సర్పంచ్ ఉప సర్పంచ్ లను కోరారు. అదేవిధంగా స్థానికంగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నటువంటి దొడ్డ చిన్న శ్రీనివాసరావును మరియు వారి మిత్రబృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,యువ నాయకులు గోవిందు నరేష్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు మాజీ వార్డు మెంబర్లు షేక్ లాల్ బిగ్,హుస్సేన్ బేగ్, మైనారిటీ నాయకులు సిలార్ పాషా,నాగు నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన పంచాయతీ అధికారి.

### వేలాల గ్రామాన్ని సందర్శించిన ఎంపీఓ శ్రీపతి బాపూరావు.





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 22, (సామాజిక తెలంగాణ),:**
మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు ఆదివారం జైపూర్ మండలంలోని వేలాల గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పంచాయతీ కార్యదర్శి తో కలసి నిర్వాణ తీరును పరిశీలించారు. గ్రామంలో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ పంచాయతీ సానిటైజేషన్ చేయాలన్నారు, ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వేరువేరుగా సేకరించిన తడి పొడి చెత్త ను కంపోస్టు ఎరువు తయారు చేయాలని, స్మశాన వాటిక పరిశుభ్రంగా ఉంచాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఇంటి పన్ను మరియు పెండింగ్ లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ లను బుధవారం వరకు 100% పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాపు రావు, పంచాయితి కార్యదర్శి రాకేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్”

### తెలంగాణ లో ఎక్కడ ప్రారంభం ఉంటే చెప్పండి కత్తెర పట్టుకొని వస్తున్న రేవంత్ రెడ్డి కి సిద్దిపేట లో వినూత్న నిరసన...



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**
సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను నిరసిస్తూ ( బి ఆర్ ఎస్ వి ) నాయకులు భారీ నిరసన
జిల్లాలోని రంగాధంపల్లి చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద నాయకులు, కార్యకర్తలు నిరసన.
ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడం సరే, మరి సిద్దిపేట నియోజకవర్గానికి రావాల్సిన నిధుల సంగతేంటని వారు ప్రశ్నించారు.
‘సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్” అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు ఈ సందర్భంగా తమ నిరసనను వినూత్నంగా తెలపడానికి చేతుల్లో కత్తెరల ప్రదర్శన.
గత ప్రభుత్వం సిద్దిపేటకు కేటాయించిన నిధులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటోందని, సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రేనని వారు మండిపడ్డారు.
సిద్దిపేట అభివృద్ధి పట్ల వివక్ష చూపిస్తే సహించేది లేదని, వెంటనే నిధులను విడుదల చేయాలని ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి నాయకులు డిమాండ్ చేశారు.

## కంచర్ల జగన్మోహన్ రెడ్డి దశదినకర్మలో పాల్గొన్న రవీందర్



**నకిరేకల్ మార్చి 22 సామాజిక తెలంగాణ దినపత్రిక**
నకరికల్లు నియోజకవర్గం పరిధిలోని కేతపల్లి మండలం లోని ఇనుపాముల గ్రామానికి చెందిన కంచర్లన్ జగన్మోహన్ రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మరియు ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు తదితరులు పాల్గొన్నారు

# జనగణనలో కుల గణన చేపట్టాలి

### బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




**భువనగిరి/ సామాజిక తెలంగాణ న్యూస్ మార్చ్ 22**
ఏప్రిల్ నెల నుంచి ప్రారంభమయ్యే దేశ జనగణన లో కుల గణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు
ఆదివారం నాడు భువనగిరి జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ....
ఏనాడో 1931లో జరిగిన కుల గణన తర్వాత ఈనాటి వరకు ఎన్ని ప్రభుత్వాలుమారినా కులగణన చేపట్టలేదని, మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో కుల గణన చేపట్టాలని బిజెపి పార్టీ పార్లమెంటులో నానా యాగి చేసిందని తీరా బీజేపీ అధికారంలోకి వచ్చాక ఏకాభిప్రాయ సాధన పేరుతో గత 11 సంవత్సరాలుగా కులగణన చేపట్టకుండా మోకాలడ్డుతోందని, దేశంలోని పలు బీసీ సంఘాలు దశాబ్దాల కాలంగా జన గణనలో కుల గణన చేపట్టాలని ఉద్యమాలు చేసిన ఫలితంగా దిగివచ్చిన ప్రభుత్వం నేడు జన గణనకు ముందుకు వచ్చిందని అందులో కుల గణన చేసి దేశవ్యాప్తంగా ఏ కులం జనాభా ఎంత ఉందో లెక్క తీసి అదే నిష్పత్తిలో ఆయా కులాల వారికి ఆర్థిక రాజకీయ వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు
సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...స్థానిక సంస్థల్లో బీసీలకు 42% వాటా కల్పించాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే 11 నెలలుగా అట్టి బిల్లును ఆమోదించకుండా కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఎందుకు తొక్కి పట్టిందని, కేవలం 42 శాతం మాత్రమే కాదు దేశ జనగణన లో కులగణన చేపట్టి అన్ని కులాల వారికి సమాన వాటా కల్పించాలని, దేశ స్వాతంత్ర ఫలాలు అట్టడుగు వర్గాల వారికి కూడా అందాలని స్వాతంత్ర వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికి అనేక కులాల వారు పార్లమెంటు గడప తొక్క లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు
సమావేశానికి కల్లెం కృష్ణ అధ్యక్షత వహించగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ స్వాగతం పలికారు
సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సిలివేరు అంజయ్య అన్నమయ్య వెంకటేష్ గొట్టిపాముల శ్రీనివాస్ సముద్రం శ్రీనివాస్ కొల్లూరి రాజయ్య పుట్ట రమేష్ పాల్గొన్నారు.

# అన్నారుగూడెం లో పారిశుధ్య లోపం సెక్రెటరీ నిర్లక్ష్యం అనారోగ్యంతో ప్రజలు

**అన్నారుగూడెం (ఖమ్మం బ్యూరో) మార్చి 23 (సామాజిక తెలంగాణ న్యూస్) :**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు అల్లాడిపోతూ వున్నారు అన్నారుగూడెం అసలు ఏం జరుగుతుంది వివరాల్లోకి వెళితే అంతుచిక్కని ఆవేదనలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఆ గ్రామంలో సెక్రెటరీ ఆ గ్రామానికి వచ్చి 7 8 నెలలు మరియు సంవత్సరంలోపు గడుస్తున్నా కూడా ఎటువంటి దోమల మందు కొట్టడం గానీ చెయ్యలేదని డ్రైనేజీలు క్లీనింగ్ చేయకపోవడం వల్ల రోడ్లమీద పెద్ద పెద్ద రాళ్లు డ్రైనేజీలలో చెత్తాచెదారం బాటిల్లతో నిండి ఉండడం మురువు నీరు స్టాక్ గా ఉండడంతో వాటిపైన మలేరియా దోమలు ఫైలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు అదేవిధంగా కొందరు అనారోగ్యంతో హాస్పిటల్కు తిరుగుతూ అనారోగ్య పాలవుతున్నారని అక్కడున్న ప్రజలు తమ బాధలతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డ్రైనేజీలలో భయంకరమైనటువంటి మురుగునీరు బాటిల్లు చెత్తాచెదారంతో ఎక్కడ చూసిన దర్శనమిస్తున్నాయి అక్కడ నీళ్లు స్టాక్ ఉండటం వలన దోమలు గుడ్లు పెట్టే అధిక సంఖ్యలో దోమలు విస్తరించి ప్రమాదకరమైనటువంటి ప్రాణహాని మరియు ప్రాణాపాయ స్థితి ఏర్పడే పరిస్థితిలో ఉన్నాయని అక్కడున్న ప్రజలు భయభ్రాంతులకు



గురవుతున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు అక్కడ ఉన్నటువంటి సెక్రటరీ అక్కడ పారిశుధ్య లోపం పై ఎటువంటి స్పందన లేకుండా ప్రజలకు స్వచ్ఛతమైన స్పెషల్టీస్ కల్పించకుండా అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉండడాన్ని ప్రజలు బాధలతో కన్నీరు అవుతున్నారు అక్కడున్నటువంటి ప్రజలు రోడ్లపై పులివిల్లులు వేసుకొని పోయినా కూడా అక్కడ అధికారులు పట్టించుకోలేనటువంటి పరిస్థితి కొన్ని ఏరియాలలో వాటర్ స్టాకు ఉన్న ప్రాంతాలలో వాటిపైన మట్టి పోయించి బ్లీచింగ్ చల్లడం వంటి పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేసిన కూడా ఎటువంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమైన విషయాలు చర్చించుకుంటున్నారు లోకల్ లో ఉన్నటువంటి సర్పంచి కార్యకర్తలు కూడా దీనిపైన స్పందించి ప్రక్కన ప్రజలకు పారిశుధ్య లోపంపై చర్చిచేసి కావలసినటువంటి స్పెషల్టిస్ కల్పించి అక్కడ ఉన్నటువంటి డ్రైనేజీలు క్లీనింగ్ చేయించి ప్రభుత్వఅధికారులు ఆదేశానుసారంగా బ్లీచింగ్ చల్లడం డ్రైనేజీ క్లీనింగ్ చేయడం దోమలు మందు కొట్టించడం ఇవన్నీ చేయించాలని ఎక్కడున్నటువంటి ప్రజలు కోరుతున్నాడు అక్కడ ఉన్న గ్రామ పంచాయతీకి వస్తున్నటువంటి గ్రాండ్లు ఎక్కడికి పోతున్నాయని గ్రామపంచాయతీలోను నిధులతో ఎందుకు అక్కడ పారిశుద్ధాన్ని శుభ్రం చేయట్లేదని అక్కడున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తల్లాడ మండలంలో ఉన్నటువంటి ఎం పీ ఒ తెలియజేసినా కూడా స్పందించినటువంటి పరిస్థితి ఉందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో పారిశుద్ధతను నిర్మూలించాలని అక్కడున్న ప్రజలు అధికారులను అడిగితే వాళ్లపైన టార్గెట్ చేసి వాళ్ళని ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రజలు తమ బాధలను వెళ్ళబుచ్చుతూ కన్నీరు వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికార యంత్రాంగం కళ్ళు తెరిచి అన్నారుగూడెం ఉన్నటువంటి పారిశుధ్యన్ని సవరించి డ్రైనేజీలు క్లీనింగ్ చేయించి దోమలు ముందు కొట్టించి బ్లీచింగ్ ప్రమానుసారంగా చల్లి ప్రజలకు స్వచ్ఛతను శుభ్రతను కల్పించాలని అక్కడున్న ప్రజలు కోరుతున్నారు నిర్లక్ష్యం వహించిన అధికారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## తాలూకా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఘనంగా పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రైతు సంబరాల పేరుతో తాలూకా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రారంభమైంది. పెద్దదగడ గ్రామానికి చెందిన దాతల సహకారంతో ఈ పోటీలు నిర్వహించగా, మేకల సహదేవుడు రూ. 40,000, పోచమోని పెద్ద వెంకటస్వామి రూ. 15,000, చెన్నమోని గంగయ్య యాదవ్ రూ. 10,000, కన్నమోని శంకరయ్య యాదవ్ రూ. 5,000 నగదు ఈ దాతల సహకారంతో ఆటల పోటీలు నిర్వహిస్తూ బహుమతులను అందించారు. అలాగే మరణించిన వారి జ్ఞాపకార్థం కూడా బహుమతులు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్ , గ్రామ పెద్దలు పూజలు నిర్వహించి ఈ ఎద్దుల బండలాగుడు





పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తెలిపారు. పోటీలను చూడటానికి భారీగా ప్రజలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో పెద్దదగడ గ్రామానికి చెందిన చెన్నమోని గంగన్న మొదటి బహుమతి రూ. 20,000ను కైవసం చేసుకున్నారు. కొప్పునూర్ గ్రామానికి చెందిన నంది మధుసూదన్ రెడ్డి ద్వితీయ బహుమతి రూ. 15,000ను గెలుచుకోగా, మూడవ స్థానంలో నిలిచి రూ. 10,000ను కూడా సాధించారు. జటప్రోలు గ్రామానికి చెందిన కుమ్మరి దర్గయ్య నాలుగో బహుమతి రూ. 5,000ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్, గ్రామ ఉపసర్పంచ్ మొలకలపల్లి రమేష్, మేకల సహదేవుడు, పోచమోని శ్రీహరి, చెన్నమోని గంగ, కన్నమోని శంకరయ్య, కన్నమోని శ్రీను, కరాల వెంకటేష్, గోద దర్గయ్య, బొల్లు నరసింహ, మేకల నరేష్, పోచమోని శేఖర్, గోద ఎల్లస్వామి, సి.రాజు, మల్లేష్, జింకల కృష్ణ, పెద్దతగడ గ్రామ రైతులు, రైతు కమిటీ సభ్యులు, క్రీడల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com